మా కలం.. మీ గళం..
# మన గళం
దిన పత్రిక
RNI : APTEL/ 2017/74310

త్వరలోనే అమరావతిని అధికారిక రాజధానిగా ధ్రువీకరించే గెజిట్



2లో..

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | పబ్లిషర్ : నగరూరు రాఘవేంద్ర | సంపుటి : 08 | సంచిక : 152 | ఆదివారం | 23 - 11 - 2025 | పేజీలు: 8 | వెల: 4

# పుట్టపర్తిలో ఆధ్యాత్మిక వాతావరణం

- సత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో రాష్ట్రపతి, ముఖ్యమంత్రి
- సత్యసాయి బోధనలు మానవతకు మార్గదర్శకం
- సమన్విత ప్రపంచం కోసం సేవా సందేశం





మన గళం, పుట్టపర్తి : పుట్టపర్తిలో జరుగుతున్న భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు ఆధ్యాత్మిక భక్తి, సేవా భావంతో కోలాహలంగా కొనసాగుతున్నాయి. ఈ వేడుకల్లో భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో కలిసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. కార్యక్రమాల్లో పాల్గొన్న నాయకులు సత్యసాయి బాబా బోధనలను స్మరించుకున్నారు. సాయి కుల్వంత్ హాలులో రాష్ట్రపతి, ముఖ్యమంత్రి, మంత్రులు కలిసి సత్యసాయి మహాసమాధిని దర్శించి పూజలు చేశారు. అనంతరం జరిగిన శతజయంతి సభలో భగవాన్ సత్యసాయి బాబా సేవా తత్వాన్ని రాష్ట్రపతి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన జీవితాంతం మానవ సంక్షేమం కోసం పనిచేశారని, ఆయన సందేశాలు నేటికీ కోట్లాది మంది ప్రజలకు ప్రేరణగా నిలుస్తున్నాయని అన్నారు. భారతీయ విలువలైన సత్యం, శాంతి, ప్రేమ, సేమఇవి సమాజాన్ని సమన్వయంతో ముందుకు నడిపే శక్తులని ప్రముఖులు తెలియ జేశారు. సమగ్ర మానవతా దృష్టిని ప్రపంచానికి అందించిన సత్యసాయి తత్వం, సామరస్యంతో కూడిన ప్రపంచ నిర్మాణానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఈ శతజయంతి ఉత్సవాల ద్వారా సత్యసాయి బాబా చూపిన సేవా మార్గాన్ని కొనసాగించాలనే పిలుపు పలికారు. పుట్టపర్తి



కార్యక్రమాలు రాష్ట్రానికి, దేశానికి ఆధ్యాత్మిక ప్రేరణనిచ్చే వేదికగా మారాయి.

# పాక్ నుంచి డ్రోన్ల సాయంతో ఆయుధాల స్మగ్లింగ్



- ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ చర్యలో నలుగురు అరెస్ట్
- లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు సరఫరా చేయడానికి ఆయుధాల రవాణా ప్రయత్నం

మన గళం, న్యూఢిల్లీ : దేశ రాజధానిలో అంతర్జాతీయ ఆయుధాల అక్రమ రవాణా రాకెట్‌ను ఢిల్లీ పోలీసు క్రైమ్ బ్రాంచ్ ఛేదించింది. పాకిస్థాన్ నుంచి డ్రోన్ల సాయంతో పంజాబ్ సరిహద్దుల గుండా భారత్‌కు అక్రమంగా ఆయుధాలను తరలిస్తున్న ముఠా నెట్‌వర్క్ బయటపడింది. ఈ రాకెట్ లారెన్స్ బిష్ణోయ్ మరియు ఇతర గ్యాంగ్‌స్టర్లకు ఆయుధాలను సరఫరా చేయాలని ప్లాన్ చేసినట్టు పోలీసులు వెల్లడించారు. పోలీసులు నలుగురు స్మగ్లర్లను అరెస్ట్ చేసి విచారణ జరపగా, వీరు లారెన్స్ బిష్ణోయ్, 2 లో..

# భారత్-పాకిస్థాన్ యుద్ధాన్ని చైనా తెలివిగా వాడుకుంది



- 'ఆపరేషన్ సిందూర్' ప్రభావం
- పాక్‌కు భారీగా ఆయుధాల సరఫరా

మన గళం, న్యూఢిల్లీ : ఈ సంవత్సరం ఏప్రిల్ 22న జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్ లోయలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించిన తర్వాత, భారత వైమానిక దళం ప్రతీకార యాత్రగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలపై జరిగిన వైమానిక దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ పరిణామాలే భారత్-పాకిస్థాన్‌ల మధ్య యుద్ధానికి దారితీశాయి. ఈ యుద్ధ పరిస్థితిని చైనా వ్యూహాత్మకంగా ఉపయోగించుకున్నట్టు తాజా నివేదికలు వెల్లడిస్తున్నాయి. పాకిస్థాన్‌కు భారీ స్థాయిలో ఆయుధాలను సరఫరా చేసిన చైనా, ఈ ప్రక్రియ వెనుక దాగి ఉన్న అసలు ఉద్దేశం ఇప్పుడు బయటపడింది. చైనా తయారు 2 లో..

# సీఎం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే గౌరు



మనగళం, ప్రత్యేక ప్రతినిధి : విజయవాడలో సీఎం నారా చంద్రబాబు నాయుడిని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాణ్యం నియోజక వర్గంలో నెలకొన్న ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# నిబద్ధతతో ప్రజలకు సేవలు అందించాలి

- అఖిల భారత సర్వీసుల అధికారులతో జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పు వచ్చే విధంగా నిబద్ధతతో, సేవాభావం తో ప్రజలకు సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన మర్రి చెన్నారెడ్డి మానవ వరుల అభివృద్ధి సంస్థ లో శిక్షణ పొందుతున్న 16 మంది ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్, ఐఈఎస్ లు(అఖిల భారత సర్వీసుల అధికారులు) జిల్లాలో ఆదోని, ఎమ్మిగనూరు మున్సిపాలిటీలు, మండలాల్లో అభివృద్ధి కార్యకలాపాలను పరిశీలించేందుకు జిల్లాకు వచ్చిన నేపథ్యంలో శనివారం కలెక్టరేట్ లోజిల్లాకలెక్టర్ తో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రాముఖ్యత, పారిశ్రామికాభివృద్ధి, అక్షరాస్యత, ఇతర వివరాల ను గురించి అఖిల భారత సర్వీసుల అధికారులకు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలనలో మానవీయ కోణాన్ని స్పృశిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. సానుకూల దృక్పథంతో పని చేస్తూ, మనం పని చేస్తున్న ప్రాంతాల అభివృద్ధికి, ఆ ప్రాంత ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో జడ్పీ సీఈవో నాసర రెడ్డి, 16 మంది అఖిల భారత సర్వీసుల అధికారులు పాల్గొన్నారు.

# జనసేన బలోపేతంపై పవన్ కళ్యాణ్ దృష్టి




- పార్టీ కమిటీల నిర్మాణం, కూర్పుపై కీలక సమీక్ష
- జిల్లావారీగా శ్రేణుల బలోపేతానికి దిశానిర్దేశం


మన గళం, అమరావతి : జనసేన పార్టీ శ్రేణుల బలోపేతం, కమిటీల పునర్నిర్మాణంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ధ్యాస పెట్టారు. పార్టీ విస్తరణ కార్యక్రమాలు వేగవంతం కావడానికి అవసరమైన మార్పులు-చేర్పులపై శనివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్య నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు. కమిటీల నిర్మాణం, వాటి కూర్పు, 2 లో..

# డైరెక్టర్ నాగమునికి సన్మానం



మనగళం, కర్నూలు సిటీ : నంద్యాల జిల్లా నుంచి ఎంపికైన ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగముని అభినందన సభ శనివారం జిల్లా పరిషత్ సమావేశ భవనంలో ఘనంగా జరిగింది. రాజకీయ నాయకులు, స్నేహితులు, సన్నిహితులు నాగమునికి అభినందనలు తెలిపారు. పూలమాలలు వేసి శాలువాలు కప్పి సన్మానించారు. అదేవిధంగా కర్నూలు జిల్లా నుంచి ఎంపికైన ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర కూడా నాగమునికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. శాలువా కప్పి సత్కరించారు.

# ఢిల్లీలో గాలి నాణ్యత తీవ్రంగా క్షీణించడంతో ఆంక్షలు కఠినతరం



- ఎన్‌సీఆర్ అంతటా 50 శాతం ఉద్యోగులకు 'ఇంటి నుంచే పని' సూచన

మన గళం, న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత మరోసారి తీవ్ర స్థాయికి పడిపోయింది. శనివారం ఉదయం నగరంలోని మొత్తం గాలి నాణ్యత సూచిక (ఏక్యూఐ) 359గా నమోదై 'తీవ్రమైన' స్థాయిని చేరుకుంది. అనేక ప్రాంతాల్లో పొగమంచు దట్టంగా కమ్మేసి, 2 లో..

# పాక్ నుంచి డ్రోన్ల సాయంతో ఆయుధాల స్మగ్లింగ్

బంబీహా, గోగీ, హిమాంశు భౌ గ్యాంగ్‌లకు ఆయుధాలు అందజేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. ఈ గ్యాంగ్‌కు పాకిస్థాన్ గూఢచారి సంస్థ ఐఎస్‌ఐతో నేర ముడిపాటు ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నారు. పాకిస్థాన్ మార్గంగా టర్కీ, చైనా దేశాల్లో తయారైన హై-ఎండ్ పిస్టల్స్ భారత్‌కు సప్లై అయ్యే అవకాశాలపై దర్యాప్తు కొనసాగుతోంది. నిందితుల నుంచి 10 విదేశీ సెమీ-ఆటోమేటిక్ పిస్టల్స్, 92 బుల్లెట్లు స్వాధీనం కావడం ఈ రాకెట్ విస్తృతతను సూచిస్తోంది. మొబైల్ ఫోన్ రికార్డులు, బ్యాంక్ లావాదేవీలు, సోషల్ మీడియా కమ్యూనికేషన్ ఆధారంగా ఈ ముఠా నెట్‌వర్క్‌ను మరింతగా విస్తరించి విచారణ చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. ఇటీవల హర్యానాలో భారీ ఎత్తున పేలుడు పదార్థాల తయారీ బయటపడిన ఘటన ఇంకా చర్చలో ఉండగానే ఢిల్లీలో ఈ రాకెట్ బస్టు కావడంతో ఉత్తర భారతదేశంలోని క్రైమ్ నెట్‌వర్క్‌లు, అంతర్జాతీయ స్మగ్లింగ్ గ్యాంగుల మధ్య ఉన్న సంబంధాలు మరోసారి వెలుగులోకి వచ్చాయి.

# భారత్-పాకిస్థాన్ యుద్ధాన్ని చైనా తెలివిగా వాడుకుంది

చేసిన హెచ్‌క్యూ-9 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్, పీఎల్-15 ఎయిర్ టు ఎయిర్ మిస్సైల్స్, జీ-10 యుద్ధవిమానాలను పాక్‌కు అందజేసింది. పాక్ వీటిని భారత్‌పై యుద్ధంలో వినియోగించినట్టు సమాచారం. అయితే అసలు ట్విస్ట్ ఏంటంటే ఈ ఆయుధాలను పాక్‌కు సరఫరా చేయడం ద్వారా చైనా రెండు ప్రయోజనాలు పొందింది. మొదటిది: పెద్ద మొత్తంలో ఆర్థిక లాభం. రెండోది: యుద్ధంలో ఆయుధాలు ఎలా పనిచేస్తున్నాయన్న 'లైవ్ టెస్ట్ ట్రయల్స్' పూర్తి చేసుకోవడం. ఈ విధంగా చైనా తన సైనిక సామర్థ్యాన్ని పరీక్షించుకోవడంతో పాటు పాక్‌ను తన ఆయుధాలపై మరింతగా ఆధారపడేలా చేసుకున్నట్టు భావిస్తున్నారు. ఇక మరో వివాదాస్పద విషయం రాఫెల్ యుద్ధవిమానాలపై చైనా చేసిన తప్పుడు ప్రచారం. ఫ్రెంచ్ ఇంటెలిజెన్స్ నివేదిక ప్రకారం, ఇండోనేషియా ఫ్రెంచ్ రాఫెల్ యుద్ధవిమానాలను కొనుగోలు చేయాలన్న నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిన చైనా వెంటనే దుష్ప్రచార యంత్రాంగాన్ని రంగంలోకి దించింది. సోషల్ మీడియాలో నకిలీ ఖాతాల ద్వారా ఏఐ, వీడియో గేమ్ ఫుటేజ్‌లను ఉపయోగించి రాఫెల్ విమానాలను తమ జే-35 యుద్ధవిమానాలు కూల్చివేశాయని భ్రమ సృష్టించే వీడియోలను వైరల్ చేసింది. ఈ దుష్ప్రచారాన్ని ఆధారంగా చూపుతూ చైనీస్ ఎంబసీ అధికారులు ఇండోనేషియా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి రాఫెల్ కొనుగోలును నిలిపివేయించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం అంతర్జాతీయ రక్షణ రంగంలో పెను చర్చకు దారితీసింది. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, చైనా ఇలాంటి వ్యూహాలతో ఒకేసారి ఆర్థిక లాభం, సైనిక ప్రయోగాలు, అంతర్జాతీయ ప్రభావం ఇవన్నీ సాధించే ప్రయత్నం చేస్తోంది. భారత్-పాక్ యుద్ధ ప్రభావం గ్లోబల్ జియోపాలిటిక్స్‌లో కొత్త మార్పులకు దారితీస్తోందని నిపుణులు చెబుతున్నారు.

# ఢిల్లీలో గాలి నాణ్యత తీవ్రంగా క్షీణించడంతో ఆంక్షలు కఠినతరం



కాలుష్య ప్రభావం మరింత పెరిగింది. దీంతో ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఆనంద్ విహార్, వివేక్ విహార్, నోయిడా, బావన, జహాంగీర్పురి వంటి ప్రాంతాల్లో ఏక్యూఐ 400 దాటిపోవడం గమనార్హం. నోయిడా సెక్టార్ 125లో గాలి నాణ్యత 434గా నమోదు కాగా, వివేక్ విహార్‌లో 423, బావనలో 419, రోహిణిలో 414, అశోక్ విహార్‌లో 403, నెహ్రూ నగర్‌లో 402, ఐటీవో ప్రాంతంలో 370గా నమోదు అయింది. దీని వల్ల ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతం మొత్తం తీవ్ర కాలుష్య వలయంలో చిక్కుకుంది. పరిస్థితి మరింత దిగజారుతుందనే అంచనాతో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి అత్యవసర చర్యలు తీసుకుంది. ఎన్‌సీఆర్ లోని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు 50 శాతం సిబ్బందికి ఇంటి నుంచే పనిచేసే విధానాన్ని అమలు చేయాలని ఆదేశించింది. వాహనాల రాకపోకలను తగ్గించడం ద్వారా ఉద్గారాల ప్రభావాన్ని తగ్గించడమే ఈ చర్య లక్ష్యంగా వెల్లడించింది. కాలుష్య ప్రభావం చిన్నారులపై అధికంగా ఉండటంతో ఢిల్లీ ప్రభుత్వం కూడా కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో ఆరుబయట క్రీడలు, కార్యకలాపాలు, ఈవెంట్లను పూర్తిగా నిలిపివేయాలని సూచించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ఈ ఆదేశాలు అమల్లోకి వచ్చాయి. ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలోని విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, క్రీడా సంఘాలు కూడా ఈ మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాల్సి ఉంటుంది. నిపుణులు గాలి నాణ్యత దిగజారడానికి వాహన ఉద్గారాలు, పరిశ్రమల కాలుష్యం, పంట అవశేషాల దహనం, వాతావరణ మార్పులు ప్రధాన కారణాలుగా పేర్కొంటున్నారు. ప్రజలు బయటికి వెళ్లేటప్పుడు మాస్కులు ధరించాలని, పిల్లలు, వృద్ధులు ఇళ్లలోనే ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

# జనసేన బలోపేతంపై పవన్ కళ్యాణ్ దృష్టి

బాధ్యతల పంపిణీ వంటి కీలక అంశాలపై సమావేశంలో చర్చ సాగింది. పార్టీ కార్యకర్తల మనోభావాలు, వారి సూచనలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని పవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణులకు సూచించారు. ముఖ్యంగా ఉమ్మడి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో జనసేనకు బలమైన పునాది ఉందని, ఈ జిల్లాల్లో నాయకత్వాన్ని మరింత పటిష్టం చేసి కార్యక్రమాల వేగం పెంచాలని సూచించారు. తన ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయ బృందం వివిధ నియోజకవర్గాల నుంచి పార్టీ శ్రేణులు, వీర మహిళలతో చర్చలు చేపట్టింది. వారి అభిప్రాయాలు, సూచనలు, క్షేత్రస్థాయి రాజకీయ పరిస్థితులు, పాలనాపరమైన అంశాలపై ప్రజల స్పందన వివరాలు సేకరించి నివేదిక రూపంలో సిద్ధం చేస్తున్నారు. ఈ నివేదికలను పవన్ కళ్యాణ్ స్వయంగా నిశితంగా పరిశీలిస్తున్నారు. పార్టీ శ్రేణులు గ్రామ స్థాయి వరకు చురుకుగా పనిచేయాలంటే రాష్ట్ర కమిటీ నుంచి జిల్లా, మండల, గ్రామ కమిటీల నిర్మాణం పూర్తిగా పకడ్బందీగా జరిగాలి అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అన్ని నియోజకవర్గాల నుంచి చర్చల ఆధారంగా నివేదికలు వెంటనే సమర్పించాలని కేంద్ర బృందానికి ఆదేశించారు. జనసేన బలోపేత ప్రక్రియలో భాగంగా జిల్లావారీ సమీక్షలు, కొత్త బాధ్యతల పంపిణీ, శ్రేణుల శక్తి-సామర్థ్యాల అంచనాలు త్వరలో మరింత వేగవంతం కానున్నాయి.

# త్వరలోనే అమరావతిని అధికారిక రాజధానిగా ధ్రువీకరించే గెజిట్

**పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టే అవకాశం**

**రైతులకు 98% రిటర్న్ ప్లాట్ల పంపిణీ పూర్తైందని మంత్రి వెల్లడి**

**ప్రపంచ స్థాయి రాజధాని కోసం దీర్ఘకాలిక మాస్టర్ ప్లాన్**



మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని అధికారికంగా ధ్రువీకరించే గెజిట్ బిల్లు త్వరలోనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబడనున్నట్లు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రకటించారు. అమరావతి సంబంధిత గెజిట్ ప్రక్రియ చివరి దశలో ఉందని, ప్రస్తుతం హెూంశాఖలో ఫైల్ క్లియర్ అయి, న్యాయ శాఖలో పరిశీలన జరుగుతోందని తెలిపారు. రాబోయే శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లు పెట్టే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన పెమ్మసాని చంద్రశేఖర్, అమరావతి రైతులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విశేష పురోగతి సాధించిందని అన్నారు. ఇప్పటివరకు 98 శాతం రైతులకు రిటర్న్ ప్లాట్ల పంపిణీ పూర్తయిందని, మిగిలిన రెండు శాతం సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా అభివృద్ధి చేయడానికి దీర్ఘకాలిక మాస్టర్ ప్లాన్ సిద్ధమవుతోందని మంత్రి వెల్లడించారు. వచ్చే 15 ఏళ్లలో జనాభా పెరుగుదల, వ్యాపార-ఆర్థిక విస్తరణ, రవాణా సౌకర్యాలు, పచ్చదనం, మౌలిక వసతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సమగ్ర ప్రణాళిక రూపొందిస్తున్నట్టు చెప్పారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలు ఇప్పటికే అమరావతి అభివృద్ధి పట్ల ఆసక్తి చూపుతున్నాయని, ఈ ప్రాజెక్టు భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రాన్ని మార్చేలా రూపొందించబడుతోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# అండర్-19 రాష్ట్ర హాకీ చాంపియన్‌షిప్ ప్రారంభం





మన గళం, నక్కపల్లి : 69వ ఆంధ్రప్రదేశ్ అంతర జిల్లా స్కూల్ గేమ్స్‌లో భాగంగా నక్కపల్లిలో అండర్-19 బాలబాలికల హాకీ చాంపియన్‌షిప్ పోటీలను మంత్రి అనిత ఘనంగా ప్రారంభించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొనడం వల్ల నక్కపల్లి క్రీడామైదానం క్రీడాస్ఫూర్తితో సందడిగా మారింది. కార్యక్రమం ప్రారంభానికి ముందుగా హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులు ఘటించారు. భారత క్రీడల చరిత్రలో ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు స్మరణాంజలి అర్పించారు. తరువాత విద్యార్థి క్రీడాకారులతో పరిచయం చేసుకున్న మంత్రి అనిత వంగలపూడి, వారికి ఉత్తేజం నింపుతూ క్రీడల విలువను వివరించారు. క్రీడల్లో పాల్గొనే పిల్లలు శారీరకంగా, మానసికంగా మరింత బలంగా తయారవుతారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి నిరంతరం కట్టుబడి ఉందని, యువతకు ఆధునిక సదుపాయాలు అందించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని ఆమె హామీ ఇచ్చారు. ఈ పోటీలు రాష్ట్రంలో యువ ప్రతిభకు వేదికగా నిలవనున్నాయని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. విజేతలుగా నిలిచే జట్లు జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని ప్రాతినిధ్యం వహించనున్నాయి.

# పలాస-కాశీబుగ్గ తొక్కిసలాట బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మన గళం, పలాస : శ్రీకాకుళం జిల్లా పలాస-కాశీబుగ్గలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఇటీవల జరిగిన తొక్కిసలాట ఘటన స్థానిక ప్రజలను తీవ్ర విషాదంలో ముంచింది. ఈ దురదృష్టకర ఘటనలో బూరగం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఎదురు చిన్నమ్మ ప్రాణాలు కోల్పోయారు. టెక్కలి నియోజకవర్గ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఈరోజు చిన్నమ్మ కుటుంబాన్ని స్వయంగా పరామర్శించారు. కార్యకర్త మరణం పార్టీకి తీరని లోటు అని, ఈ విషాద సమయంలో కుటుంబానికి పూర్తి అండగా ఉంటామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ద్వారా లభించే ప్రమాద బీమా పథకం కింద చిన్నమ్మ కుటుంబానికి రూ.5 లక్షల చెక్కును అచ్చెన్నాయుడు అందజేశారు. ఈ ఆర్థిక సాయం కుటుంబానికి తక్షణ ఉపశమనం కల్పించేందుకు దోహదం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన మరోసారి స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా చిన్నమ్మ కుటుంబానికి అవసరమైన సహాయం అందించేందుకు పార్టీ ముందుంచుతుందని మంత్రి హామీ ఇచ్చారు.



3 కర్నూల్ న్యూస్

ఆదివారం
23 - 11 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ గా రామ గిడ్డయ్య



మనగళం, కర్నూలు సిటీ : రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ గా టీడీపీ బీసీ నాయకుడు పర్ల గ్రామం ఉప్పరి రామ గిడ్డయ్య ఎంపకయ్యారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నందికొట్కూరు ఇన్ చార్జ్ గౌరు వెంకటరెడ్డితోపాటు సీఎ చంద్రబాబుకు రామ గిడ్డయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## అధికారులపై చర్యలు తీసుకోవాలి




మనగళం, కర్నూలు కలెక్టరేట్ : ఏపీ మెప్మా ఆర్పీల సంఘం పొదుపు లక్ష్మి గ్రూపుల సమన్వయ కమిటీ చేపట్టిన నిరవధిక నిరసన రెండవ రోజు ఏపీ మెప్మా అర్పీల సంఘం జిల్లా కార్యదర్శి ఉమాదేవి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండీ అంజిబాబు మాట్లాడుతూ మహిళా మార్ట్ ఏర్పాటు కోసం 66 లక్షల రూపాయలు వసూలు చేసి నిర్వహణ చేయలేక చేతులెత్తేసిన మెప్మా పీడీ, ఐబీలదే బాధ్యతని అని ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యమే మహిళా మార్ట్ మూతకు కారణమైందని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పొదుపు మహిళల పెట్టుబడిని తిరిగి ఇవ్వాలన్నారు. ఏపీ మెప్మా ఆర్ పి ల సంఘం జిల్లకార్యదర్శి ఎస్.ఉమాదేవి, అధ్యక్షులు పి.రుద్రమ్మ, కోశాధికారి సుజాతప్రసాద్, నగర అధ్యక్ష. కార్యదర్శులు లక్ష్మీ బాయ్,ఎస్.షబానా మాట్లాడుతూ ఏ ఉద్దేశ్యంతో గ్రూప్ లు ఏర్పాటు చేశారో ఆ ఉద్దేశ్యం మరచిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసీ ఎస్.డబ్లు ఫెడరేషన్ రాష్ట్రనాయకులు జె.దివాకర్ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో ఆర్పీలు మంజుల, కన్యక,బి జ్యోతి, రాజేశ్వరి, గౌతమి, లలిత, ముంతాజ్,సోనీ, మహేశ్వరి, రేణుక, పొదుపు సభ్యులు కుమారి, సీతమ్మ, రాధిక, పల్లవి, రేణుక, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి డ్రాగన్ బోట్ పోటీలకు ఏపీ క్రీడాకారులు



మనగళం, కర్నూలు సిటీ : ఈనెల 24 నుంచి 27 వరకు మహారాష్ట్ర రాష్ట్రంలోని నాందేడ్ లో జరగబోయే 12వ జాతీయ స్థాయి సీనియర్ డ్రాగన్ బోట్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం కర్నూలు రైల్వే స్టేషన్ నుంచి పయనమయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ డ్రాగన్ బోట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గంగాధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి మాట్లాడారు. జాతీయ స్థాయిలో సత్తా చాటి రాష్ట్ర జట్టు విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఏపీ జట్టు మిక్స్ విభాగంలో పాల్గొంటున్నట్లు వారు తెలిపారు.

## బీఈడీ విద్యాసంస్థలపై దృష్టి సారించండి



మనగళం, కర్నూలు సిటీ : ఉపాధ్యాయ శిక్షణ ఇచ్చే బీఈడీ విద్యాసంస్థల తీరుపై దృష్టి సారించాలని కోరుతూ శనివారం రాయలసీమ విశ్వవిద్యాలయం ఉపకులతి బసవరావుకు రాయలసీమ ఉద్యమ నాయకుడు, రాయలసీమ విద్యార్థి సమైక్య వ్యవస్థాపక అధ్యక్షుడు సీమ కృష్ణ రాథోడ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాథోడ్ మాట్లాడుతూ అనేక కాలేజీలు ఎన్సీటీఈ గుర్తింపు లేకుండానే తరగ తులు నిర్వహిస్తున్నాయన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయన్నారు. అదేవిధంగా తనిఖీలు నిర్వర్తించకుండా ఆమోదాలు ఇస్తున్నట్లు విమర్శలు వెలువెత్తు తున్నాయన్నారు. యూనివర్సిటీ పరిశీలనలు కాగితాలకే పరిమితమైందన్నారు. యూనివర్సిటీ అనుబంధానికి ముందు జరగాల్సిన మౌలిక వసతుల తనిఖీలు, ల్యాబ్‌లు, లైబ్రరీలు, ఫ్యాకల్టీ అర్హతల పరిశీలన వంటి ముఖ్యమైన అంశాలు అనేక చోట్ల జరగలేదని అన్నారు. ఒక్కసారి కూడా తనిఖీ చేయని కళాశాలలకు కూడా అనుబంధం ఇచ్చినట్లు ఆరోపణలు లేకపోలేదన్నారు. జాతీయ ఉపాధ్యాయ విద్యా మండలి(ఎన్సీటీఈ) ప్రకారం బీఈడీ కళాశాలలో మౌలిక వసతులు ప్రమాణాలు పాటించని వాటిపై సౌత్రన్ రీజనల్ కమిటీకి (ఎస్ఆర్సీ) ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం





మనగళం, కర్నూలు క్రైం : రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యంగా ప్రతి శనివారం తనిఖీలు నిర్వహించాలన్న కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పోలీసులు ముందుకు సాగుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలతో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించాలని, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకూడదని, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని ప్రజలకు పోలీసులు సూచించారు. వాహనాలు తనిఖీ చేశారు. హెల్మెట్ ధరించని వాహనచోదకులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రమాదం జరిగితే జరిగే నష్టాలు, కుటుంబ సభ్యుల వేదనను వాహనచోదకులకు అర్థమయ్యేలా వివరించారు.

## రేపు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో నవంబర్ 24 వ తేదీ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల నుండి వినతులు స్వీకరించి పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాలు, డివిజన్ స్థాయిలోనూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చున్నారు.

## మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడమే లక్ష్యం

**– కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**





మనగళం, కర్నూలు కలెక్టరేట్ : రైతులు పండించే పంటలకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో రైతులు పండించే పంటలకు మార్కెటింగ్ చేసే విధంగా కలెక్టర్ ట్రేడర్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించే పంటలకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తూ, సాగు చేసిన పంటలకు సరైన ధర లభించేలా చర్యలు తీసుకోవాలని ట్రేడర్లను ఆదేశించారు. రైతులు సాగు చేసిన పంటలను ట్రేడర్ లతో మ్యాపింగ్ చేసి రైతులు నష్టపోకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు న్యాయమైన ధర అందే విధంగా మార్కెటింగ్ కార్యకలాపాలు నిర్వహించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో బరువు కొలిచే యంత్రాలలో ఎటువంటి అవినీతి జరగకుండా చూసుకోవాలని, అదే విధంగా రైతులకి కనీస మద్దతు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రైతులు పండించే ప్రధాన పంటలకి మార్కెట్ లింకేజులు బలపరచాలన్నారు. మార్కెట్ యార్డ్ లో శానిటేషన్ సక్రమంగా జరిగే విధంగా చూసుకోవాలని ఏడీ ని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణా రెడ్డి, మార్కెటింగ్ ఏడీ నారాయణ మూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ జయలక్ష్మి , ట్రేడర్ లు తదితరులు పాల్గొన్నారు.

## రేపు కాంగ్రెస్ కేంద్ర కమిటీ సభ్యులు రాక

మనగళం, కర్నూలు సిటీ : కాంగ్రెస్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఈ నెల 24వ తేదీన కర్నూలు వస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశలో భాగంగా నలుగురు కేంద్ర కమిటీ సభ్యులు హెచ్ సి యోగేష్, సాకే శంకర్, సొంటి నాగరాజు, సూర్య నాయక్ రానున్నారు. కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం కళా వెంకట్రావు భవనంలో సోమవారం ఉదయం 10 గంటలకు నిర్వహించే జిల్లా సమావేశానికి కేంద్ర కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు.

## వైద్య కళాశాలలను ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు గూడూరు మండలంలో పూర్తైన కోటి సంతకాల సేకరణ

మన గళం గూడూరు: వైద్య కళాశాలలను ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు వైఎస్ఆర్‌సీపీ అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు కోడుమూరు నియోజకవర్గంలో కోటి సంతకాల కార్యక్రమం ఉద్యమ స్ఫూర్తితో నిర్వహిస్తున్నామని వైఎస్ఆర్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ తెలిపారు. పార్టీ ఎస్ఈసీ సభ్యుడు, కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన కోటి సంతకాల సేకరణలో కోడుమూరు నియోజకవర్గం అగ్రస్థానంలో నిలిచిందని తెలిపారు. కోడుమూరు నియోజకవర్గం గూడూరు మండల పరిధిలోని అన్ని గ్రామాలు మండల కన్వీనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమం శనివారం పూర్తి అయ్యింది. ఈ మేరకు సంతకాలు చేసిన పత్రాలను నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ కి పార్టీ నేతలు అందజేశారు. లక్ష్యాన్ని ముందుగానే పూర్తి చేసిన పార్టీ శ్రేణులను ఈ సందర్భంగా ఆదిమూలపు సతీష్ గారు అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కోటి సంతకాల సేకరణలో పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని ప్రజలకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వల్ల కలిగే అనర్థాలను వివరించి చైతన్యవంతం చేశారని తెలిపారు. ఇందుకు కృషి చేసిన ప్రజాప్రతినిదులు, పార్టీ క్యాడర్‌ను అభినందించారు. 18 నెలలు కావస్తున్నా తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో 17 ప్రభుత్వ వైద్యకళాశాలలను నిర్మించి, ప్రభుత్వానికి లక్ష కోట్ల ఆస్తిని ఏర్పాటు చేశారని కొనియాడారు. అలాంటి ప్రభుత్వ కళాశాలల్లో అర్హత ఉన్న వారికి సీట్లు లేకుండా పేద వారిని వైద్య విద్యకు దూరం చేసేందుకు ప్రభుత్వం వైద్య కళాశాలలను ప్రైవేటు వారికి అప్పగిస్తోందని ఆరోపించారు. కార్యక్రమం వైఎస్ఆర్‌సీపీ జిల్లా ప్రచార విభాగం కార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా రైతు విభాగం జిల్లా కార్యదర్శి ఎల్లారెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి మాధవస్వామి, జిల్లా కార్మిక శాఖ విభాగం కార్యదర్శి దివాకర్ రెడ్డి, గూడూరు మండలం ట్రెజరర్ రామచంద్రుడు, శివా, బడే సాహెబ్, రాముడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# సత్య సాయి బాబా ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మనగళం, నంద్యాల: భగవాన్ పుట్టపర్తి సత్యసాయిబాబా శత జయంతోత్సవాలను జిల్లా వ్యాప్తంగా అత్యంత వైభవంగా, ప్రభుత్వ అధికారిక కార్యక్రమంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ శనివారం జిల్లా ఉన్నతాధికారులు, మండల స్థాయి అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఈ ఏడాది భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా ప్రతి మండలం, నియోజకవర్గం, జిల్లా స్థాయిలో శ్రీ సత్యసాయి సేవా సంఘాల సహకారంతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారిక గుర్తింపు కల్పించిన ఈ ఉత్సవాల్లో ప్రజలందరూ పాల్గొని, భక్తి, సేవామయ వాతావరణాన్ని సృష్టించేందుకు కృషి చేయాలన్నారు. ఈ ఉత్సవాల ద్వారా ప్రజల్లో భక్తి, సేవా భావనలు మరింత పెంపొందించేందుకు ప్రయత్నించాలని కలెక్టర్ సూచించారు. ఉత్సవాల పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం, మండల అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకుని ప్రతి అంశాన్ని నాణ్యంగా అమలు చేయాలన్నారు.

24 నుంచి మీకోసం రైతన్న : రైతుల అభ్యున్నతికి దోహదపడే మీకోసం రైతన్న కార్యక్రమాన్ని ఈ నెల 24వ తేదీ నుంచి ప్రారంభించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు వంటి కీలక అంశాలపై రైతుల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ అనుబంధ రంగాల అధికారులతో పాటు గ్రామ సచివాలయ సిబ్బందితో మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి,



రోజుకు కనీసం 30 మంది రైతులను ప్రత్యక్షంగా కలిసి చైతన్య వంతులను చేయాలన్నారు. రైతులను కలిసినప్పుడు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించడంతో పాటు, ప్రస్తుత పాటించాల్సిన పంటల పద్ధతులు, అగ్రిటెక్ వినియోగం, ప్రభుత్వ పథకాల వివరాలను వివరించాలని ఆదేశించారు.

# చామకాలువ ప్రాంతాన్ని పరిశీలించిన జేసీ



మనగళం, నంద్యాల : నంద్యాల పట్టణంలోని చామకాలువకు కేటాయించిన భూమిని కొందరు ఆక్రమించుకుంటున్నారనే ఫిర్యాదులు రావడంతో శనివారం జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ....గతంలో చామకాలువకు వరద నీరు వచ్చిన సమయంలో నంద్యాల పట్టణంలోని పలు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో చామకాలువకు రక్షణ గోడ ఏర్పాటు చేసేందుకు కాలు ఆనుకుని భూసేకరణ చేయడం జరిగిందన్నారు. ఈ భూమిని కొంతమంది ఆక్రమించుకుంటున్నారన్న ఫిర్యాదు రావడంతో పరిశీలించామన్నారు. ఇక్కడ ఎటువంటి ఆక్రమణలు జరగడానికి వీలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులకు తెలిపారు. మున్సిపల్ కార్యాలయం వెనుక వైపు ఉన్న సర్వే నెంబర్ 415 నందు 50 సెట్ల స్థలంలో ఇస్కాన్ ప్రతినిధులు కోరిన నేపథ్యంలో ఆ స్థలాన్ని జేసీ పరిశీలించారు.

# చిన్నారులను బాగా చూసుకోవాలి

**– తల్లిలాంటి ప్రేమను అంగన్వాడీ కేంద్రాలు అందించాలి**
**– పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి**
**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




మనగళం, నంద్యాల : అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు తల్లిలాంటి ప్రేమను అందజేయాలని సీడీపీఓలు, సూపర్వైజర్లను జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్, అపార్ ఐడీ, అభా ఐడీ, ప్రీస్కూల్ అటెండెన్స్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీ లీలావతి, జిల్లా కోఆర్డినేటర్ అశోక్ తదితరులు వివిధ అంశాలపై కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సమావేశాల్లో విద్యా, ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమ శాఖకు ఎక్కువ శాతం బడ్జెట్ కేటాయించడం జరుగుతోందన్నారు. ప్రభుత్వాలు స్త్రీ శిశు సంక్షేమ శాఖకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందో తెలుసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు, పాలిచ్చే తల్లులకు ఎన్నో వేల కోట్ల రూపాయలతో పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు అందజేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు అందించే ఆహారం వల్ల దేశ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు ఉండాలని, అంతేకుండా పరిసరాలతో పాటు టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు తాజా కాయగూరలతో పాటు వారి వయస్సును బట్టి విలువలతో కూడిన విద్యను చిన్నారులకు అందించాలని సూచించారు. టీనేజ్ గర్భాలకు సంబంధించి బనగానపల్లె, డోన్, ఆళ్లగడ్డలో ఎక్కువ శాతం కేసులు నమోదు అవుతున్నాయని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని సీడీపీఓలను కలెక్టర్ ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా 6 నెలల నుండి 3 సం.లు, 3 సం.ల నుండి 6 సం.ల వయస్సు ఉన్న పిల్లలు ఎంత మంది ఉన్నారనే వివరాలను సోమవారం సాయంత్రం నాటికి అందజేయాలని ఆదేశించారు. అనంతరం సఖీ వన్ స్టాప్ సెంటర్, మిషన్ వాత్సల్య, పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలు తదితర అంశాలపై కులకుశంగా చర్చించారు. అదే విధంగా దత్తత ప్రక్రియకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

# నా చివరి క్షణం కూడా ప్రజలకే అంకితం.. చల్లా




మన గళం అవుకు : నా చివరి క్షణం కూడా ప్రజలకే అంకితం చేస్తున్నట్లు వైఎస్ఆర్సిపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి శనివారం అన్నారు. నంద్యాల జిల్లా అవుకు పట్టణంలో చల్లా ప్రజా భవన్ పున ప్రారంభం సందర్భంగా ప్రారంభ అనంతరం చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎప్పుడు ఎటువంటి సమస్య వచ్చినా చల్లా ప్రజాభవన్ తెరిచే ఉంటుందని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి తమ సమస్యలను పరిష్కరిస్తానని ఆయన అన్నారు.

# జనప్రియ నేత గుమ్మనూరు శీనన్న కు జన్మదిన శుభాకాంక్షలు.

**– గుమ్మునూరు జయరాము సమక్షంలో కేకు కట్టింగ్ సంబరాలు. – భారీఎత్తున తరలివచ్చిన, నాయకులు, అభిమానులు.**





( ఆలూరు మనగళం ): ఆలూరు నియోజకవర్గంలో ?గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాము సోదరుడు మరియు దేవరగట్టు శ్రీ మళామల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు జన్మదినం సందర్భంగా సొంత గ్రామమైన గుమ్మనూరులో స్థానికంగా వెలసిన బసవేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం స్వగృహం నందు సోదరుడు గుమ్మనూరు నారాయణ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యుల మధ్య కేక్ కట్ చేసి వేడుక జరుపుకున్నారు. గుమ్మునూరు నుండి ఆలూరు వరకు దాదాపు వంద వాహనాలలో భారీ ర్యాలీ నిర్వహించారు. చెక్ పోస్ట్ వద్ద అభిమానుల మధ్య భారీగా బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేశారు. మహర్షి వాల్మీకి విగ్రహానికి మరియు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆలూరులో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాము మరియు సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి మరియు అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. గుమ్మునూరు శీనన్న అభిమానుల మధ్యలో విందులో పాల్గొని, వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు.

# శ్రీశైల మల్లన్నకు పల్లకీ ఉత్సవం



మనగళం శ్రీశైలం : ఈ రోజు (22.11.2025) మధ్యాహ్న సమయానికి మూలా నక్షత్రం రావడంతో లోకకల్యాణం కోసం దేవస్థానం శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించింది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల ్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి ఊయలసేవ

మనగళం శ్రీశైలం : ఈ రోజు ( 22.11.2025) మధ్యాహ్న సమయానికి మూలానక్షత్రం రావడంతో లోకకల్యాణం కోసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించింది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడింది. ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ,



పుష్పార్చనలు జరిపించబడింది. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరిగింది.



# సంపాదకీయం

## సామాజిక మాధ్యమాల్లో తప్పుదోవ పట్టించే సమాచారం - ప్రజాస్వామ్యానికి పెరుగుతున్న ప్రమాదం

సామాజిక మాధ్యమాలు ప్రజలకు సమాచారాన్ని అందించే ముఖ్య వేదికలుగా ఎదిగినప్పటికీ, వాటిలో విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న తప్పుడు విలేఖనం, ఫేక్ న్యూస్, ప్రోపగాండా సందేశాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్రమైన సవాలుగా మారాయి. నమ్మకమైన వార్తలకన్నా ఆకర్షణీయంగా కనిపించే తప్పుదోవ పట్టించే కంటెంట్ వేగంగా పాకిపోవడం వల్ల ప్రజలలో గందరగోళం పెరుగుతుంది. ఇది ఎన్నికల మూల్యాలను, పాలనపై నమ్మకాన్ని, సామాజిక సమన్వయాన్ని సైతం దెబ్బతీసే ప్రమాదం ఉన్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రస్తుతం ఎక్కువగా యువత, పల్లెల్లోని చిన్న వయసు వినియోగదారులు ఫార్వర్డ్ అయిన సమాచారాన్ని అసలు వాస్తవం తనిఖీ చేయకుండా నమ్ముతున్నారు. దీని వల్ల సామాజిక ఉద్రిక్తతలు, వర్గ విభజనలు, కొన్ని సందర్భాల్లో హింసాత్మక సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా ఎన్నికల సంవత్సరాల్లో ఫేక్ న్యూస్ మరింత పెరిగి, ఓటర్లను భావోద్వేగపరచి రాజకీయ ప్రయోజనాలు పొందే ప్రయత్నాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ పరిణామాలు ప్రజాస్వామ్య ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరమని అధ్యయనాలు చెబుతున్నాయి.

తప్పుడు సమాచార వ్యాప్తి వెనుక ఉన్న ప్రధాన కారణం ఆల్గోరిథమ్స్ వినియోగదారు ఎక్కువగా చూడగల కంటెంట్‌ను ముందుకు నెడుతూ, వాస్తవాన్ని పక్కనపెట్టి సెన్సేషన్‌కు ప్రాధాన్యం ఇస్తాయి. ఈ విధానంతో తప్పుదోవ పట్టించే పోస్టులు ఎక్కువ రీచ్ పొందుతాయి. రాజకీయ పార్టీలు, ఆన్‌లైన్ ట్రోల్స్, బాట్స్ సిస్టమ్‌ల వాడకం మరింత ఉద్రిక్తత సృష్టించి, ప్రజల మనోభావాలను మలుపు తిప్పే ప్రయత్నం చేస్తాయి.

ప్రజాస్వామ్యానికి ప్రధానమైన పారదర్శకత, సమాచార స్వేచ్ఛ వంటి మూల్యాలు ఈ డిజిటల్ యుగంలో విచ్ఛిన్నం అయ్యే ప్రమాదం పెరుగుతోంది. ప్రజలు నిజమైన సమాచారాన్ని గుర్తించలేని పరిస్థితి ఒక విధంగా వాటి పదునైన తీర్పు శక్తిని కూడా దెబ్బతీస్తోంది. ఎన్నికల ముందు ప్రచారం చేసే డిజిటల్ ప్రకటనలు కూడా వాస్తవాలను వక్రీకరించి ఓటర్లను మభ్యపెట్టేలా తయారు అవుతున్నాయి. ఇది ప్రజాస్వామ్య ప్రక్రియను ప్రభావితం చేసే ప్రధాన ఆయుధంగా మారింది.

ఇందుకు ప్రతిస్పందనగా కొన్ని దేశాలు ఫేక్ న్యూస్‌ను నియంత్రించేందుకు చట్టాలు తెచ్చాయి. కానీ మాట స్వేచ్ఛను కాపాడుకుంటూనే, దుష్ప్రచారం నియంత్రణ ఎలా చేపట్టాలి అనేది క్లిష్ట సమస్యగానే ఉంది. టెక్ కంపెనీలు స్వచ్ఛందంగా చర్యలు తీసుకోవడం చాలా సమక్తమైన పరిష్కారం కాదని అనుభవం చెబుతోంది. అంతర్జాతీయ సంస్థలు మాధ్యమ ప్లాట్‌ఫార్మ్‌పై కఠిన నిబంధనలు విజయవంతం చేసేందుకు మార్గాలను పరిశీలిస్తున్నాయి.

ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు మీడియా లిటరసీని బలపరచడం అత్యంత ముఖ్యమైన అంశంగా నిపుణులు సూచిస్తున్నారు. ప్రతి పౌరుడు డిజిటల్ సమాచారాన్ని స్వీకరించే ముందు ధృవీకరించడమే మూల సూత్రంగా అవలంబించాలి. పాఠశాల స్థాయి నుంచే మీడియా అవగాహన విద్యను ప్రవేశపెట్టడం అత్యవసరంగా అవసరం ఉంది. సమాజం మొత్తం నిజానిజాలు తెలుసుకునే శక్తిని పెంచుకున్నప్పుడే ఫేక్ న్యూస్‌కు గట్టి ప్రతిఘటన సాధ్యమవుతుంది. సమగ్రంగా చూస్తే, సామాజిక మాధ్యమాల్లో పెరుగుతున్న తప్పుడు సమాచార ప్రభావం ప్రజాస్వామ్యానికి దీర్ఘకాల ముప్పుగా మారుతోంది. సమాచారం స్వేచ్ఛను కాపాడుతూ, అపనిందా ప్రచారాన్ని నియంత్రించే సమతుల్యత అవసరం. ఇది కేవలం ప్రభుత్వాలు చేయాల్సిన పని కాదు. ప్రతి పౌరుడూ నిజం నిలబడేందుకు తన వంతు పాత్ర పోషించినప్పుడే ప్రజాస్వామ్యం సురక్షితంగా ముందుకు సాగుతుంది.

## దోమల వ్యాప్తి చెందకుండా శుభ్రంగా ఉంచవలనని ఆదేశించడం అయినది

– కోడుమూరు ఎంపీడీవో ఏసీ రాముడు



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండలంలోని పులకుర్తి గ్రామాన్ని కోడుమూరు ఎంపీడీవో ఏసీ రాముడు సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం నందు పారిశుద్ధ కార్యక్రమం నిర్వహణ సక్రమంగా చేయవలెనని సంబంధిత గ్రీన్ అంబాసిడర్స్ కి సూచనలు ఇవ్వడం జరిగినది అదేవిధంగా డెంగ్యూ కేసెస్ ఉన్నటువంటి రెండు ఇండ్లను కూడా సందర్శించడం జరిగినది



ఆ ఇండ్ల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచి దోమల వ్యాప్తి చెందకుండా శుభ్రంగా ఉంచవలనని ఆదేశించడం అయినది . గ్రామంలో పారిశుద్ధ నిర్వహణ అనేది విలేజ్ అండ్ శానిటేషన్ కమిటీ బాధ్యత అని అందులో పంచాయతీ కార్యదర్శి సర్పంచ్ ఏఎన్ఎం ఇంజనీరింగ్ అసిస్టెంట్ వీరందరూ కూడా బాధ్యతగా గ్రామంలో కమిటీగా ఏర్పడి ప్రతి ఒక్కరు కూడా సమన్వయం చేసుకొని సమిష్టి బాధ్యతగా గ్రామాన్ని శుభ్రంగా పెట్టి ప్రజలకు ఎటువంటి అనారోగ్య పరిస్థితులు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఈ కమిటీ మీద ఉందని వారందరు కూడా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 104 వాహనంలో మందుల కొరత సిపిఎం

మన గళం కోడుమూరు: అనుగొండ గ్రామంలో ఆ గ్రామ సమస్యలపై పరిశీలనకు వెళ్లిన సిపిఎం పార్టీ నాయకులు గఫూర్ మియ. వీరన్న 104 వైద్య సంచార వాహనాన్ని పరిశీలించడం జరిగింది . ఈ వాహనం ప్రతి గ్రామానికి 15 రోజులకు ఒకసారి వస్తుంది అందులో గ్రామీణ ప్రాంతాలకు కావలసినటువంటి పేద ప్రజలకు మందులు అందజేస్తుంది సిపిఎం పార్టీ నాయకులు ఏఏ మందులు దొరుకుతాయని గ్రామ ప్రజలను అడగగా నెలరోజుల పాటు మందులు వాడే కొండయ్య అనే ఒక గ్రామ పెద్దమనిషిని అడగగా అతను చాలామందులు లేవు అని చెప్తున్నారని అన్నారు అక్కడ ఉన్నటువంటి మందులు మాత్రమే ఇచ్చి పంపిస్తున్నారని చెప్పాడు పారాసిటమాల్ గాని నొప్పుల మందులు గాని ఆంటీబయాటిక్ గాని ఇలా చాలా రకాల మందులు లేవని చెప్తున్నారని ఆయన అన్నారు అనంతరం 104 డి ఓ గారిని కలవగా ఆయన వచ్చే నెలలో మందులు వస్తాయి కొన్ని రకాల మందులు లేవని చెప్పడం జరిగింది ఈ వాహనాలను భవ్య అనే ఏజెన్సీ ద్వారా నడుపుతున్నట్లు తెలిసింది మందుల కొరత ఉండడం ప్రభుత్వం నుంచి సరఫరా చేయడం లేదా లేక ఏజెన్సీవారు పంపిణీ చేయడంలో లోపం ఉన్నదా అనేది అధికారులు తేల్చాల్సి ఉంది ఎందుకంటే గ్రామీణ ప్రాంతాల్లో పేదలు సొంత డబ్బులు పెట్టి మందులు కొనాలంటే ఇబ్బందులు పడుతున్నారు నిత్యం వాడుతున్నటువంటి బీపీ మాత్రలు కానివ్వండి జ్వరం మాత్రలు కానివ్వండి నొప్పులు మాత్రలు గాని ఇలాంటివి అనునిత్యం వాడేవారు ఉంటారు మరి ఇలాంటి మాత్రలు కూడా 104 వాహనంలో లేకపోవడం




చాలా దురదృష్టకరం గ్రామీణ ప్రాంతాలకు 104 సేవలు చాలా మంచిగా ఉపయోగపడుతున్నాయి కానీ మందులు లేకుండా ఏదో ఉన్న మందుల వరకు ఇచ్చి చేయి దులుపుకోవడం చాలా బాధాకరం అధికారులు ఈ మందుల కొరతపై దృష్టి సారించి పేద ప్రజలకు 104 ద్వారా ఇప్పటినుంచి అయినా అన్ని రకాల మందులు ఇవ్వాలని సిపిఎం పార్టీ స్థానిక నాయకులు తెలియజేశారు

## మాక్ అసెంబ్లీకి డోన్ పట్టణానికి చెందిన విద్యార్థిని పి. సుసన్న

మన గళండోన్ మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల 8వ తరగతి విద్యార్థిని పీ. సుసన్న రాష్ట్రస్థాయి మాక్ అసెంబ్లీకి ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 175 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయన్నారు. నియోజకవర్గానికి ఒక్కొక్కరి చొప్పున ఎంపిక చేయగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల పి సుసన్న ఎంపిక కావడం హర్షనీయమన్నారు. 26వ తేదీన అమరావతిలో మాక్ అసెంబ్లీ నిర్వహించే కార్యక్రమంలో సుసన్న పాల్గొంటారని వెల్లడించారు. దీంతో ప్రిన్సిపాల్ ఎం ఈ.గీత, వైస్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, సిబ్బంది విద్యార్థినిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రతిభ రాష్ట్రస్థాయిలో వెలుగొందుతుందన్నారు. ఈ విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని చెప్పారు. భవిష్యత్‌లో జాతీయ స్థాయిలో రాణించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఉపాధ్యాయుని బృందం పద్మావతి, సుస్మిత, ఆర్.ఆదిలక్ష్మి ప్రభావతి, జ్యోతి, రాధిక, ఇందిరమ్మ, స్వరూపలు విద్యార్థిని సుసన్నని అభినందించి విజయంపై ప్రశంసలు కురిపించారు.





## జుర్రేరు వాగు పునర్నిర్మాణ పనులను ప్రారంభించిన మంత్రి బీసీ జనార్ధనరెడ్డి

మన గళం బనగానపల్లె: ఈరోజు బనగానపల్లె పట్టణంలో జుర్రేరు వాగు పునర్నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగింది రూ.6.90 కోట్ల డీఎంఎఫ్ గ్రాంట్స్‌తో వాగు వెంబడి ఆక్రమణల తొలగింపు ఇరువైపులా పటిష్టమైన ఫ్లడ్ ప్రొటెక్షన్ బండ్స్ నిర్మాణం డ్రైన్స్ పటిష్టం వంటి పనులతో 52వేల క్యూసెక్కుల నీటిని తరలించే అవకాశం ఏర్పడుతుంది పనులు పూర్తయ్యాక బనగానపల్లె పట్టణం శాశ్వతంగా వరద నుంచి విముక్తి పొందనుంది.





## సుద్దల మహేష్ వారు వెండి వస్తువుల విరాళం

మనగళం శ్రీశైలం : ఈ రోజు (22.11.2025) సుద్దాల మహేష్, కొత్తపేట, శ్రీశైలం వారు ఒక వెండి పళ్ళెం మరియు వెండి గిన్నె దేవస్థానమునకు విరాళంగా సమర్పించారు. ఈ రెండు వెండి వస్తువుల బరువు 727 గ్రాములు అమ్మవారి ఆలయప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో దాతలు వీటిని పర్యవేక్షకులు గంజి రవి, అమ్మవారి ఆలయం ఇన్‌స్పెక్టర్ కె. మల్లికార్జున, జూనియర్ అసిస్టెంట్ ఎం.సావిత్రికి అందజేశారు. అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేయడం జరిగింది.



# సాంస్కృతిక కార్యక్రమాలు



మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (21.11.2025) శ్రీ వై.వి. నరసింహారావు, పోరుమామిళ్ళ, కడప జిల్లా వారిచే రామాయణం - సుందరకాండ పై తోలుబొమ్మలాట కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ తోలుబొమ్మలాట కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ కార్యక్రమములో కథకులుగా వి. నరసింహారావు వ్యవహరించగా, గాత్ర సహకారాన్ని రమణారావు, కొండమ్మ, రమణమ్మ, నాగేశ్వరరావు తదితరులు అందిస్తున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతి రోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# వెరిజోన్ భారీ లేఆఫ్స్..




వాషింగ్టన్, నవంబర్ 22, మనగళం : అమెరికాలో అతిపెద్ద వైర్‌లెస్ సేవల సంస్థలలో ఒకటైన వెరిజోన్ తమ చరిత్రలోనే అతిపెద్ద ఉద్యోగుల తొలగింపుకు సిద్ధమైంది. కార్యకలాపాలను సరళీకృతం చేయడం, ఖర్చులను తగ్గించడం, పోటీదారులతో సమానంగా నిలబడడం లక్ష్యంగా సంస్థ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని కంపెనీ సీఈఓ డాన్ షుల్మాన్ ఉద్యోగులకు పంపిన అంతర్గత నోట్ ద్వారానే బయటపడ్డట్లు తెలిసింది. అమెరికా ప్రధాన పత్రిక 'వాల్ స్ట్రీట్ జర్నల్' సమాచారం ప్రకారం13 వేల మందికి పైగా నాన్%-%యూనియన్ ఉద్యోగులు ఈ లేఆఫ్స్ ప్రభావాన్ని ఎదుర్కోనున్నారు. ఇప్పటి వరకు వెరిజోన్ చేపట్టిన ఉద్యోగ కోత చర్యల్లో ఇదే అతిపెద్దదిగా భావిస్తున్నారు. కస్టమర్లకు అందించే సేవల్లో ఆటంకాలు ఏర్పడటం, కార్యకలాపాలు అత్యంత సంక్లిష్టంగా మారడం సంస్థ అభివృద్ధికి అడ్డంకిగా మారిందని షుల్మాన్ వ్యాఖ్యానించారు. కంపెనీ కార్యకలాపాలను విభాగాల వారీగా సవరించి, బాధ్యతలను పునర్విభజించి, మార్కెట్ అవసరాలకు తగ్గట్టుగా మార్పులు చేయాల్సిన సమయం వచ్చిందని ఆయన ఉద్యోగులకు స్పష్టంచేశారు. గురువారం నుంచే లేఆఫ్ నోటీసులు పంపించడం ప్రారంభమైంది. అమెరికాలోని ఉద్యోగులపై వెంటనే ప్రభావం చూపుతున్న ఈ నిర్ణయంపైవిదేశీ ఉద్యోగులకు ఏమవుతుందో త్వరలో వెల్లడించనున్నారు. ప్రస్తుతం వెరిజోన్‌లో సుమారు ఒక లక్ష మంది పని చేస్తున్నారు. వారిలో చాలా మందికి యూనియన్ ప్రాతినిధ్యం లేకపోవడం గమనార్హం. ఇక రిటైల్ విభాగంలో కూడా మార్పులు జరుగుతున్నాయి. సంస్థకు చెందిన 179 స్టోర్లను ఫ్రాంచైజీ మోడల్‌కు మార్చడం, ఒక స్టోర్‌ను పూర్తిగా మూసివేయడం నిర్ణయించారు. ఈ మార్పుల తరువాత కూడా 1,300 కార్పొరేట్ స్టోర్లు, 6,000కు పైగా ఫ్రాంచైజీ స్టోర్లు కొనసాగనున్నాయి. తొలి లక్ష్యం 15 వేల ఉద్యోగాల కోత ఉన్నప్పటికీ, దానిని ప్రస్తుతం 13 వేలకే పరిమితం చేసినట్లు తెలుస్తోంది. ఇటీవలి కాలంలో మార్కెట్ ఒత్తిడి, తక్కువ ధర ప్రణాళికలు అందిస్తున్న ఇతర కంపెనీల పోటీ, కేబుల్ సేవల ప్రొవైడర్ల ప్రభావం కారణంగా వెరిజోన్‌కు కొత్త కస్టమర్ల చేరిక మందగించింది. ఉద్యోగుల తొలగింపులకు కారణమనే వాదనలను కంపెనీ ఖండించింది. ఉద్యోగుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కొత్త నైపుణ్యాల అభివృద్ధి కోసం 20 మిలియన్ డాలర్ల ప్రత్యేక కెరీర్ ట్రాన్సిషన్ ఫండ్ ఏర్పాటు చేసినట్లు సీఈఓ తెలిపారు.

# డిసెంబర్‌లో ఆర్‌బీఐ వడ్డీరేటు తగ్గించే అవకాశముందా?




న్యూఢిల్లీ, నవంబర్ 22 , మనగళం : ప్రపంచ ఆర్థిక పరిస్థితుల్లో కొనసాగుతున్న గందరగోళం, అనిశ్చితి మధ్య%ఔ% భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం బలంగా నిలిచి ఉండగలదన్న నమ్మకాన్ని ప్రముఖ ఆర్థిక విశ్లేషకుడు ఆరోదీప్ నంది వ్యక్తం చేశారు. దేశంలో నిత్యం మారుతున్న ద్రవ్యోల్బణ పరిస్థితులు, దిగుమతులు%-%ఎగుమతుల ఒత్తిడులు, రూపాయి విలువలో ఊగిసలాట ఉన్నప్పటికీ%ఔ% భారత్ మధ్యకాలిక ఆర్థిక దృశ్యం దృఢంగానే ఉంటుందని ఆయన తెలిపారు. ఆరోదీప్ నంది అభిప్రాయంలో ప్రధానమైన అంశం భారత్%-%అమెరికా మధ్య కుదిరే వాణిజ్య ఒప్పందం. ఈ ఒప్పందంలో నిర్ణయించే సుంకాల వల్ల రూపాయి విలువలో గణనీయమైన మార్పులు చోటు చేసుకునే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. సుంకాలు తక్కువగా నిర్ణయిస్తే భారత్‌కు లాభం, ఎక్కువగా నిర్ణయిస్తే ఎగుమతిదారులకు ఒత్తిడి పెరుగుతుందని ఆయన చెప్పారు. ఇప్పటికే అక్టోబర్‌లో దేశ వాణిజ్య లోటు భారీ స్థాయిలో పెరగడం ఆందోళన కలిగించే అంశమని, ముఖ్యంగా బంగారం వంటి దిగుమతులు అధికమవడం దీనికి కారణమని ఆయన వివరించారు. రూపాయి విలువలో వచ్చే నెలల్లో మార్పులపై కూడా నోమురా సంస్థ అంచనాలు వెల్లడించింది. 2025 చివరికి రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే బలహీనంగా ముగిసే అవకాశం ఉందని, ఆపై వచ్చే ఏడాది తొలి నెలల్లో కొంత బలపడే అవకాశం ఉందని నంది పేర్కొన్నారు. అయితే ఈ మార్పులన్నీ అమెరికాతో జరుగుతున్న వాణిజ్య చర్చలపై ఆధారపడి ఉంటాయని ఆయన చెప్పారు. దేశ ఆర్థిక వృద్ధి విషయానికొస్తే%ఔ% జూలై%-%సెప్టెంబర్ త్రైమాసికానికి వృద్ధి స్వల్పంగా తగ్గే అవకాశం ఉన్నప్పటికీ, దానిలో అంత పెద్ద ఆందోళన అవసరం లేదని నంది అభిప్రాయపడ్డారు. తక్కువ ద్రవ్యోల్బణం ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చే అంశమని, రాబోయే నెలల్లో వృద్ధి స్థిరంగా ఉండే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఈ పరిస్థితుల్లో ఆర్‌బీఐ వడ్డీరేటు తగ్గించే అవకాశముందా? అనే ప్రశ్నపై కూడా నంది స్పందించారు. ఈ నిర్ణయం ఆర్‌బీఐకి చాలా కఠినమైనదని, దేశీయ వృద్ధి, ద్రవ్యోల్బణం, ప్రపంచ వాతావరణ మార్పులను ఒకేసారి పరిశీలించాల్సి వస్తుందని ఆయన తెలిపారు. అయినప్పటికీ, వారి అంచనాల ప్రకారం డిసెంబర్‌లో కొంత మేర వడ్డీరేటు తగ్గించే అవకాశం ఇంకా ఉన్నదని చెప్పారు. రెపోరేటును 5 శాతం వరకు తీసుకురావాలని ఆర్‌బీఐ నిర్ణయించే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే ఈ నిర్ణయం ఏ దిశలోకి వెళ్తుందో ఇంకా స్పష్టత రాలేదు. ప్రపంచ వాణిజ్య పరిస్థితులు, అమెరికా విధానాల ప్రభావం, దేశీయ వినియోగంయివన్నీ ఆర్‌బీఐ నిర్ణయంపై ప్రభావం చూపుతాయని నంది తెలిపేశారు. మొత్తం మీద%ఔ% డిసెంబర్‌లో వడ్డీరేటు తగ్గించే సూచనలు ఉన్నప్పటికీ, ఆ నిర్ణయం ఆర్‌బీఐ ముందున్న పరిస్థితులపై ఆధారపడి మారవచ్చని ఆయన పేర్కొన్నారు.

# టాటా స్టాక్ దూకుడు కొనసాగుతోంది...




ముంబై, నవంబర్ 22 ,మనగళం : టాటా గ్రూప్‌లోని పలు ప్రముఖ స్టాక్‌లు ఇటీవల భారీ కరెక్షన్‌ను ఎదుర్కొన్నప్పటికీట్రెంట్, టాటా మోటార్స్, టాటా స్టీల్, టాటా టెక్నాలజీస్ వంటి వాటి ధరలు గరిష్ట స్థాయిల నుంచి బాగా జారిపోయినాఒకే ఒక్క స్టాక్ మాత్రం అసలు వెనక్కి తగ్గడం లేదు. అదే టైటాన్ కంపెనీ లిమిటెడ్.జువెల్లరీ, వాచెస్, ఐవేర్ రంగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న టైటాన్ స్టాక్ ఈ మధ్యకాలంలో అసాధారణ రీతిలో దూసుకెళ్తూ ఇన్వెస్టర్లకు వరుసగా లాభాలు అందిస్తోంది. ఇప్పటికే ఆరు%-%ఏడు వారాలు గట్టిగా పరిగెత్తిన టైటాన్, ఇప్పుడు 8వ వారంలోకూడా లాభాల్లోనే నిలిచి అరుదైన రికార్డు నమోదు చేసింది.శుక్రవారం సెషన్‌లో స్టాక్ రూ. 3,902.10 వద్ద స్థిరపడింది. వారం రోజుల్లోనే దాదాపు 2% పెరుగుదల నమోదు చేసింది. కానీ విశేషం ఏమిటంటే8 వారాల వ్యవధిలో మొత్తం 18% పెరుగుదలను నమోదు చేయడం. ఈ పెరుగుదల వల్ల కంపెనీ మార్కెట్ విలువ ఏకంగా రూ. 51 వేల కోట్లకుపైగా పెరిగింది. అంటే ఇన్వెస్టర్ల సంపద ఇటు వరుసగా ఎనిమిది వారాలుగా బాగా పెరుగుతోందన్న మాట.టైటాన్ స్టాక్ 52 వారాల గరిష్టం రూ. 3,956, కనిష్టం రూ. 2,925 వద్ద నమోదైంది. ప్రస్తుతం మార్కెట్ విలువ రూ. 3.46 లక్షల కోట్లు, దీంతో టాటా గ్రూప్‌లో అత్యధిక మార్కెట్ విలువ కలిగిన కంపెనీల్లో టైటాన్ అగ్రస్థానంలో నిలిచింది.గత ఆరు నెలలలో ఈ స్టాక్ 10%కు పైగా, ఈ ఏడాది ఇప్పటి వరకు 20%కు పైగా, ఐదు సంవత్సరాల లెక్కన చూస్తే ఏకంగా 186% భారీ పెరుగుదల సాధించింది.తాజాగా ప్రకటించిన సెప్టెంబర్ త్రైమాసిక ఫలితాల్లో కూడా టైటాన్ ఘన విజయం సాధించింది. కంపెనీ నికర లాభం 59% పెరిగి రూ. 1,120 కోట్లకు, ఆదాయం 22% పెరిగి రూ. 16,649 కోట్లకు చేరింది. విశ్లేషకుల అంచనాలను మించి టైటాన్ ప్రదర్శన నమోదు చేయడంతో స్టాక్‌పై పెట్టుబడిదారుల విశ్వాసం మరింత పెరిగింది.అన్ని టాటా స్టాక్‌లు ఒత్తిడిలో ఉండగా టైటాన్ మాత్రం దూసుకెళ్లడం మార్కెట్‌లో పెద్ద చర్చగా మారింది.

# ఫ్లిప్‌కార్ట్ బ్లాక్ ఫ్రైడే సేల్ తేదీ ప్రకటన..

హైదరాబాద్, నవంబర్ 22 ,మనగళం :ఫ్లిప్‌కార్ట్ ఈసారి బ్లాక్ ఫ్రైడే సేల్ తేదీలను అధికారికంగా ప్రకటించింది. దీపావళి ఆఫర్లు ముగిసిన కొద్దిరోజుల్లోనే మరో భారీ తగ్గింపుల పండుగను షాపింగ్ ప్రేమికుల ముందుకు తీసుకువచ్చింది. "బ్యాగ్ ది బిగ్గెస్ట్ డీల్స్" పేరుతో భారీ ఆఫర్లు, లాభాలు అందించేందుకు ఫ్లిప్‌కార్ట్ సిద్ధమవుతోంది. స్మార్ట్‌ఫోన్‌లు, టీవీలు, ల్యాప్‌టాప్‌లు, వాషింగ్ మెషీన్లు, శీతాకాలపు ఎలక్ట్రానిక్స్ వరకు అనేక వస్తువులు భారీ తగ్గింపులతో అందుబాటులోకి రానున్నాయి. ఈ సేల్‌కు సంబంధించిన ప్రత్యేక పేజీ కూడా ఇప్పటికే ప్రత్యక్ష ప్రసారంలోకి వచ్చింది. తేదీ విషయానికి వస్తేఫ్లిప్‌కార్ట్ బ్లాక్ ఫ్రైడే సేల్ ఈ నెల నవంబర్ 23 నుంచి ప్రారంభం కానుంది. దీపావళి తర్వాత ఫ్లిప్‌కార్ట్ తీసుకొస్తున్న తొలి పెద్ద ఆఫర్ ఇదే కావడంతో వినియోగదారులు ప్రత్యేక ఉత్సాహంతో ఎదురు చూస్తున్నారు. ఈ సేల్‌లో ఖరీదైన గాడ్జెట్‌ల నుంచీ తక్కువ బడ్జెట్ ఉత్పత్తుల వరకూ విభిన్న వస్తువులు తగ్గింపు ధరలకు లభించనున్నాయి.

ఈసారి ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్‌లు, స్మార్ట్‌వాచ్‌లు, పెద్ద తెరల టీవీలు, ల్యాప్‌టాప్‌లు, హోమ్ థియేటర్లు, వాషింగ్ మెషీన్లు, ఎయిర్ కండిషనర్లు, ఫ్రిజ్‌లు వంటి విభాగాలపై భారీ తగ్గింపులు ఉంటాయని కంపెనీ వెల్లడించింది. శీతాకాలం కావడంతో గీజర్లు, రూమ్ హీటర్లు వంటి ఉపకరణాలపై కూడా ప్రత్యేక ధరలు ప్రకటించే అవకాశమున్నది. సామ్‌సంగ్, ఎల్జీ వంటి ప్రముఖ బ్రాండ్‌ల ఉత్పత్తులు కూడా తక్కువ ధరకే అందుబాటులో ఉండనున్నాయి. చెల్లింపుల విషయానికి వస్తే%ఖా×%, డెబిట్, క్రెడిట్ కార్డులు అన్నీ అందుబాటులో ఉంటాయి. ఎంఐఈ సౌకర్యం కూడా ఇవ్వబడుతుంది. ఒకేసారి మొత్తం చెల్లించాల్సిన అవసరం లేకుండా, నెలవారీ వాయిదాల్లో కొనుగోలు చేసే అవకాశం వినియోగదారులకు సులభతరం అవుతుంది. అయితే భాగస్వామ్య బ్యాంకుల ప్రత్యేక తగ్గింపుల వివరాలు మాత్రం ఇంకా ప్రకటించలేదు. మొదటి రోజు ఆఫర్లను కోల్పోకుండా ఉండాలంటే




చెల్లింపు వివరాలను ముందుగానే సేవ్ చేయాలని ఫ్లిప్‌కార్ట్ సూచించింది. ఫ్లిప్‌కార్ట్ ఈ సేల్‌ను ప్రకటించడంతో అమెజాన్ కూడా తక్షణమే తన బ్లాక్ ఫ్రైడే సేల్‌ను ప్రకటించే అవకాశాలున్నాయి. ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా రెండు సంస్థల మధ్య గట్టి పోటీ నెలకొననుంది. దీపావళి తర్వాతి ప్రధాన డిస్కౌంట్ ఈవెంట్‌గా ఉన్న ఈ సేల్‌ను వినియోగదారులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవచ్చు

# క్రెడిట్ కార్డ్‌లోన్ మంచిదా? కాదా?

హైదరాబాద్, నవంబర్ 22 ,మనగళం :

ఇప్పటి ఆర్థిక పరిస్థితుల్లో దాదాపు ప్రతి ఇంట్లో ఒక క్రెడిట్ కార్డు తప్పనిసరిగా కనిపిస్తుంది. ఉద్యోగులు, వ్యాపారులు, స్వయం ఉపాధి చేసేవారు%ఔ% ఇలా వాడకంలో భారీ విస్తరణ చోటుచేసుకుంది. కారణం సులువు వినియోగం, అత్యవసర సమయంలో డబ్బు అందుబాటులోకి రావడం, పైగా అనేక రకాల ఆఫర్లు, తగ్గింపులు ఉండటం. ఈ డిమాండ్‌తో పాటు బ్యాంకులు కూడా పోటీ పడి వివిధ ప్రయోజనాలతో క్రెడిట్ కార్డులను కస్టమర్లకు అందిస్తున్నాయి.అయితే ఎక్కువగా కనిపించే పరిస్థితి ఏంటంటే%ఔ% అత్యవసరంగా డబ్బు అవసరమైనప్పుడు చాలా మంది వ్యక్తిగత రుణం కోసం ప్రయత్నిస్తారు. కానీ వ్యక్తిగత రుణాలపై వడ్డీ ఎక్కువగా ఉండటం, సేవా రుసుములు భారంగా ఉండటం వల్ల ఆ ఆప్షన్ వెనక్కి నెడుతోంది. ఈ సమయంలోనే బ్యాంకులు క్రెడిట్ కార్డుపై లోన్ తీసుకుందామా అని కస్టమర్లకు తరచూ కాల్స్ చేస్తుంటాయి. వెంటనే ఖాతాలోకి డబ్బు జమ అవుతుంది కాబట్టి కొందరు ఈ లోన్ వైపు మొగ్గ చూపుతున్నారు. అయితే ఇది నిజంగా ప్రయోజనకరమా? తీసుకోవడం మంచిదా? అని చూడాలి.

క్రెడిట్ కార్డ్‌పై ఇచ్చే లోన్ల ప్రాసెస్ నిజంగా చాలా సులువు. అప్లై చేసిన వెంటనే మొత్తం డబ్బు ఖాతాలో పడుతుంది. కార్డు లిమిట్‌ను బట్టి ఇస్తే లోన్ మొత్తం నిర్ణయిస్తారు. ఇక్కడ ముఖ్యమైన విషయం ఏంటంటే%ఔ% క్రెడిట్ కార్డుపై తీసుకునే లోన్‌ని బ్యాంకులు ప్రత్యేక రుణంగా పరిగణిస్తాయి. అంటే మన క్రెడిట్ రిపోర్టులో ఇది విడిగా కనిపిస్తుంది. దీని వడ్డీ రేటు సాధారణంగా ఎక్కువగానే ఉంటుంది. అంతేకాదు ప్రాసెసింగ్ ఫీజు కూడా వసూలు చేస్తారు. ఈ రెండు కారణాల వల్ల మొత్తం రుణభారం పెరగడమే కాకుండా, రీపేమెంట్ లేట్ అయితే సిబిల్ స్కోర్‌పైనా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది.అందుకే క్రెడిట్ కార్డుపై లోన్ తీసుకోవాలా? వద్దా? అనే ప్రశ్నకు సమాధానం ు పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకోవడం మంచిది. చాలా అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఈ ఆప్షన్‌ను ఉపయోగించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అవసరం లేకుండా తక్షణం డబ్బు అందుతుంది కాబట్టి తీసుకుంటే తరువాత రీపేమెంట్ ఒత్తిడి పెరిగి ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుంది.

అందువల్ల%ఔ% క్రెడిట్ కార్డ్‌లోన్ అనేది ఒక అవకాశం మాత్రమే. కానీ దానిని ఉపయోగించే ముందు వడ్డీ, రుసుములు, తిరిగి చెల్లించే సామర్థ్యం వంటి అంశాలను బాగా పరిశీలించడం అత్యంత అవసరం.

# ‘బాయిలోనే బల్లి పలికే’...




హైదరాబాద్, నవంబర్ 22 ,మనగళం :తెలంగాణ జానపద గానానికి తనదైన శైలి, ప్రత్యేకమైన స్వరంతో కొత్త ఊపును తీసుకొచ్చిన గాయని మంగ్లీ మరోసారి యూట్యూబ్‌లో దుమ్మురేపుతోంది. ఫోక్ పాటలు ఎప్పుడూ నేటి యువతతో పాటు పెద్దలకు కూడా సమానంగా కనెక్ట్ కావడం తెలిసిందే. ఇప్పుడు ఆమె తాజా గీతం ‘బాయిలోనే బల్లి పలికే’ విడుదలైన క్షణాల్లోనే వైరల్ అవుతూ మరోసారి మంగ్లీ ఫ్యాన్‌బేస్ ఎంత విస్తారంగా ఉందో నిరూపిస్తోంది.

ఈ పాట యూట్యూబ్‌లో విడుదలైన వెంటనే ట్రెండింగ్‌లోకి ఎగబాకింది. దీనికి ముఖ్య కారణం మంగ్లీతో కలిసి ప్రముఖ జానపద గాయని నాగవ్వ గళం కలపడం. ఇద్దరి గొంతులు కలిసినప్పుడు వచ్చే ఆ పల్లెటూరి శోభ, ఆ నిజమైన ఫోక్ వైబ్స్ శ్రోతలకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తున్నాయి. గ్రామీణ జీవితంలోని సహజ శబ్దాలు, మాటల తీరులు, పాటలోని ఉత్సాహభరితమైన రిథమ్ ు ఇవన్నీ కలిసి ఈ సాంగ్‌ను ప్రేక్షకులను వెంటనే ఆకట్టుకునేలా చేస్తున్నాయి.

ఈ పాటకు కమల్ ఎస్లావత్ సాహిత్యం అందించగా, సంగీతం సురేష్ బొబ్బిలి సమకూర్చారు. బొబ్బిలి సంతకమైన ఫోక్–ఫ్యూజన్ టచ్ ఈ సాంగ్‌లో స్పష్టంగా వినిపిస్తోంది. సాంప్రదాయ బీట్‌లు, ఆధునిక ధ్వనులను సమపాళ్లలో కలిపిన ఆయన ట్యూనింగ్ పాటను మరింత ఆకర్షణీయంగా మార్చింది. వీడియో సాంగ్‌ను దాము రెడ్డి దర్శకత్వం వహించారు. గ్రామీణ పరిసరాల్లో చిత్రీకరణ చేసిన ఈ వీడియోలో రంగుల హోరు, డ్యాన్స్ షాట్లు, పల్లె జీవనానికి దగ్గరైన విజువల్స్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. మంగ్లీ, నాగవ్వతో పాటు స్థానిక కళాకారుల పాల్గొనడం పాటకు మరింత నేటివిటీ జోడించింది.

ప్రస్తుతం ఈ పాట సోషల్ మీడియాలో అన్ని వేదికలపై షేర్ అవుతూ భారీగా వ్యూస్ సొంతం చేసుకుంటోంది. యూట్యూబ్ కామెంట్స్‌లో ప్రేక్షకులు మంగ్లీ, నాగవ్వల జోడీకి ప్రశంసలు కురిపిస్తున్నారు. మంగ్లీ ప్రతి సారి ఇచ్చే ఫోక్ ట్రీట్ ఎలా ఉంటుందో తెలిసిన అభిమానులు ఈసారి మరింత ఎంజాయ్ చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ క్రమంలో ‘బాయిలోనే బల్లి పలికే’ ఈ వారం వైరల్ ఫోక్ సాంగ్‌గా నిలిచే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి.

# మంచు మనోజ్ కొత్త అడుగు.....




హైదరాబాద్, నవంబర్ 22 మనగళం : టాలీవుడ్ నటుడు మంచు మనోజ్ తన సినీ ప్రయాణానికి విరామం ఇచ్చి, కొత్తగా సంగీత ప్రపంచంలో అడుగు పెట్టారు. చాలా ఏళ్లుగా తన హృదయంలో దాచుకున్న స్వప్నం నేడు నిజమైంది. శనివారం ఆయన కొత్త మ్యూజిక్ లేబుల్ ‘మోహన రాగ మ్యూజిక్’ అధికారికంగా ప్రారంభమైంది. సంగీతం తనకు ఎప్పుడూ ఓ ఆశ్రయం, ఓ భావప్రకటన అని మనోజ్ భావోద్వేగంగా గుర్తుచేసుకున్నారు.

మనోజ్ తెలిపిన వివరాల ప్రకారంఈ మ్యూజిక్ లేబుల్ కొత్త తరానికి వేదికగా, ధైర్యంగా ఆలోచించే సంగీత యువతకు అవకాశాలను అందించేందుకు రూపొందించబడింది. “లోకల్ హార్ట్స్, గ్లోబల్ బీట్” అన్న నినాదంతో ఈ సంస్థను ముందుకు తీసుకెళ్లనున్నట్టు ఆయన చెప్పారు.

సంగీతంపై మనోజ్‌కున్న ప్రేమ కొత్తది కాదు. లి‘పోటుగాడు’లిలో “ప్యార్ మే పడిపోయా” పాటను స్వయంగా పాడిన మనోజ్, కరోనా సమయంలో విడుదల చేసిన “అంతా బాగుంటాంద్రా” పాటతో మంచి పేరు తెచ్చుకున్నాడు. అలాగే పిస్తా పిస్తా, ఎన్నో ఎన్నో, ప్రాణం పోయే బాధ వంటి పాటలకు సాహిత్యం కూడా రాశారు.

తండ్రి మంచు మోహన్ బాబు, అన్న విష్ణు, అక్క లక్ష్మీ మంచుఈ కుటుంబానికి సంగీతం, సినిమా పట్ల ఉన్న అనుబంధమే ‘మోహన రాగ’ అనే పేరుకి ప్రేరణగా ఉందని ఆయన పేర్కొన్నారు. హాలీవుడ్ చిత్రం కోసం అచ్చు రాజమణితో కలిసి పనిచేసిన అనుభవం తన సంగీత ప్రయాణంలో ప్రత్యేకమైనదన్నాడు. అంతర్జాతీయ స్థాయిలో కొత్త ప్రాజెక్టులు రూపొందుతున్నాయని, వాటిని త్వరలో ప్రకటించనున్నట్టు మనోజ్ తెలిపారు. తెలుగు సంగీతాన్ని ప్రపంచానికి మరింత దగ్గర చేయడం తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

# ప్రియాంకతో స్టెప్పులు.. మహేశ్‌బాబుతో ప్రశంసలు...



హైదరాబాద్, నవంబర్ 22 ,మనగళం :దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తనయుడు, యువ నిర్మాత ఎస్.ఎస్. కార్తికేయ నేడు తన 34వ పుట్టినరోజుని జరుపుకుంటున్నారు. సినీ పరిశ్రమలోని అనేకమంది ప్రముఖులు ఆయనకు శు భాకాంక్షలు తెలుపుతుండగా, ముఖ్యంగా ‘వారణాసి’ చిత్ర బృందం పంపిన సందేశాలు ప్రత్యేకంగా నిలిచాయి. అందులో సూపర్‌స్టార్ మహేశ్‌బాబు, గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రా వ్యాఖ్యలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి.సూపర్‌స్టార్ మహేశ్‌బాబు, కార్తికేయ పుట్టినరోజును పురస్కరించుకుని పంపిన సందేశంలో

“మేం నిర్మించే ప్రతి పనికి వెనక నిలిచే నిశ్శబ్ద శక్తి నువ్వే. కఠినమైన పనుల్నీ సులభంగా, శాంతంగా పూర్తి చేసే నీ తీరు ఎప్పుడూ ఆశ్చర్యమే. ఈ కొత్త సంవత్సరం నీకు మరింత విజయాలు తీసుకురావాలి,” అని ప్రేమగా రాశారు.“తేలికగా తీసుకో నా మిత్రమా! ప్రతి గొప్ప పనికి వెనక నిలబడే నిశ్శబ్ద వ్యక్తికి జన్మదిన శుభాకాంక్షలు. ‘వారణాసి’ ప్రయాణంలో నీతో కలిసి డాన్స్ చేయడం చాలా ప్రత్యేక అనుభవం,” అంటూ ప్రియాంక రాసుకొచ్చింది. ఆమె దీనితో పాటు ఓ సరదా వీడియోను కూడా పంచుకుంది. అందులో ‘ప్రేమికుడు’ సినిమా లోని ‘ఊర్వశి ఊర్వశి’ పాటకు కార్తికేయతో కలిసి అడుగులు వేస్తూ కనిపించింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.కార్తికేయ ప్రస్తుతం ‘వారణాసి’ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. రాజమౌళి పర్యవేక్షణ, మహేశ్‌బాబు ప్రధాన పాత్ర, ప్రియాంక చోప్రా కీలక పాత్ర ు ఈ చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడటానికి ముఖ్య కారణాలు.కార్తికేయ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు, సినీ ప్రముఖులు పంపుతున్న శుభాకాంక్షలు సోషల్ మీడియా అంతా సందడి చేస్తున్నాయి.

# నర్గీస్‌కు ఖరీదైన బహుమతి..




ముంబై, నవంబర్ 22, 2025 ,మనగళం : బాలీవుడ్ గ్లామర్ ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నర్గీస్ ఫక్రీ మరోసారి వార్తల్లో నిలిచింది. ‘రాక్‌స్టార్’ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి తొలి చిత్రంతోనే స్టార్‌డమ్ అందుకున్న ఈ ముద్దుగుమ్మ, ఆ తర్వాత వరుసగా విభిన్నమైన చిత్రాల్లో నటిస్తూ ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఇటీవల ‘హౌస్‌ఫుల్%–%5’లో నటించి బాలీవుడ్ ప్రేక్షకులను అలరించిన ఆమె, తెలుగులో పవన్ కల్యాణ్ నటించిన ‘హరి హర వీరమల్లు’లో కీలక పాత్ర పోషించి తెలుగు ప్రేక్షకులకూ దగ్గరైంది. ఇటీవలే తన సన్నిహితుడు టోనీ బేగ్‌ను కాలిఫోర్నియాలో నిరాడంబరంగా వివాహం చేసుకున్న నర్గీస్, ఆ తర్వాత స్విట్జర్లాండ్‌లో హనీమూన్‌ను ఆస్వాదించింది. పెళ్లి విషయాన్ని ఎక్కువగా పబ్లిక్ చేయకుండా సైలెంట్‌గా కొనసాగించినా.. తాజాగా తన 46వ పుట్టినరోజు సందర్భంగా జరిగిన ఓ విషయం మాత్రం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అదేంటంటే.. ఆమె భర్త టోనీ బేగ్ ఆమెకు పది కోట్ల రూపాయల విలువ చేసే లగ్జరీ రోల్స్ రాయిస్ కారును గిఫ్ట్‌గా ఇవ్వడం.

పెళ్లయ్యాక అందుకుంటున్న తొలి బర్త్‌డే కావడంతో ఈ సర్‌ప్రైజ్ మరింత స్పెషల్‌గా మారింది. గ్లామరస్ లుక్‌లో గాగుల్స్ పెట్టుకుని ఆ ఖరీదైన కారులో కూర్చుని ఫోజులు ఇస్తున్న నర్గీస్ ఫోటోలు, వీడియోలు నెట్టింట తెగ హల్‌చల్ చేస్తున్నాయి. అభిమానులు “లక్కీ లేడీ”, “ఇదే లైఫ్” అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. ఇక నర్గీస్ తన ఆరోగ్య జీవనశైలి గురించి కూడా ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు వెల్లడించింది. తాను కొన్ని సందర్భాల్లో తొమ్మిది రోజుల పాటు కేవలం నీళ్లతోనే గడుపుతానని చెప్పింది. అలా చేయడం చాలా కష్టం అని తెలిపిన ఆమె, ఆ సమయంలో ముఖం కాస్త మారిపోతుంది, చెక్కిల్లు లోపలికి వెళ్తాయి, ముఖంలో గ్లో మాత్రం కనిపిస్తుంది అని పేర్కొంది. విటమిన్లు, మినరల్స్ అధికంగా ఉన్న ఆహారాన్ని మాత్రమే తీసుకుంటూ ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటానని చెప్పింది. ఇక ఇప్పుడు కోట్ల కారుతో నర్గీస్ జరుపుకున్న పుట్టినరోజు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అభిమానులు, సినీ ప్రముఖులు ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తుండగా.. ఈ లగ్జరీ గిఫ్ట్‌పై కూడా చర్చ జోరుగా సాగుతోంది

# బీస్ట్ మోడ్‌లో సమంత..





హైదరాబాద్, నవంబర్ 22, ,మనగళం :

టాలీవుడ్ స్టార్ నటి సమంత రూత్ ప్రభు మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం ‘మా ఇంటి బంగారం’ సినిమా షూటింగ్‌తో బిజీగా ఉన్న ఆమె జిమ్‌లో తన వర్కౌట్ సెషన్స్‌కి సంబంధించిన ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయడంతో అవి నెట్టింట్లో వైరల్ అయ్యాయి. ఆ ఫోటోలో బ్యాక్, ఆర్మ్ మసిల్స్‌ను ఫ్లెక్స్ చేస్తూ కనిపించిన సమంత ఫిట్‌నెస్ ట్రాన్స్‌ఫార్మేషన్ అభిమానులను ఆకట్టుకుంటోంది. గ్రే స్పోర్ట్స్ బ్రా, నేవీ లెగింగ్స్, వైట్ స్నీకర్స్‌లో ఆమె అథ్లెటిక్ లుక్‌కి సోషల్ మీడియాలో విపరీతమైన స్పందన లభిస్తోంది.

కొద్ది గంటల్లోనే ఈ ఫోటోలకు లక్షల్లో లైకులు, వేలాది కామెంట్లు వచ్చాయి. “సామ్ ఈజ్ బ్యాక్”, “బీస్ట్ మోడ్ ఆన్”, “ఇంత స్ట్రాంగ్ లుక్ ఇంతకు ముందు చూడలేదు” అంటూ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. కొన్నాళ్ల క్రితం మయోసైటిస్‌తో బాధపడి, శారీరకంగా చాలా వీక్‌గా మారిన సమంత ఇప్పుడు క్రమంగా కోలుకుని, మళ్లీ పూర్తి శక్తితో ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టిందన్న విషయం అభిమానులకు మరింత ఉత్సాహం ఇస్తోంది.

ఇదిలా ఉండగా, ఇటీవల అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతున్న ‘ది ఫ్యామిలీ మాన్ సీజన్ 3’ హిట్ కావడంతో సమంత మరోసారి చర్చల్లోకి వచ్చింది. ఈ సిరీస్‌కు వచ్చిన పాజిటివ్ రివ్యూలను ఆమె ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేస్తూ, చాలా రోజుల తర్వాత ఇంతగా ప్రశంసలు రావడం సంతోషంగా ఉందని పేర్కొంది. సీజన్ 2లో కీలక పాత్ర పోషించిన సమంత, కొత్త సీజన్‌లోనూ కథనం, ఎమోషన్స్, రియలిస్టిక్ ప్రెజెంటేషన్‌ను రాజ్ %డ% డీకే టీమ్ తీసుకువెళ్లిన తీరును ప్రశంసించింది. హై ఇంటెన్సిటీ డ్రామా, పవర్‌ఫుల్ యాక్షన్ సన్నివేశాలు, సహజమైన నటనతో ఈ సిరీస్ మరోసారి తన స్థాయిని నిరూపించుకున్న నేపథ్యంలో సమంతపై మళ్లీ టాక్ పెరిగింది. తన ఫిట్‌నెస్ ఫోటోలు, ఓటీటీ విజయం, కొత్త సినిమాల అప్‌డేట్స్‌తో సమంత ప్రస్తుతం టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. అభిమానులు ఆమె ‘మా ఇంటి బంగారం’ చిత్రం విడుదల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తుండగా, ఆమె తదుపరి ప్రాజెక్టులు ఏంటి, ఫిట్‌నెస్ జర్నీ ఎలా కొనసాగుతుందో చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## సేవా కార్యక్రమాలలో కేశవరెడ్డి విద్యార్థులు





మనగళం, కర్నూలు సిటీ : నగరంలోని వెంకటరమణ కాలనీలోని కేశవరెడ్డి పాఠశాల 8వ తరగతి విద్యార్థులు 77వ జాతీయ ఎన్ సీసీ దినోత్సవాలను పురస్కరించుకొని ఎన్ సీసీ అధికారి కాల్నాల్ జోబి ఫిలిం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కర్నూలు నగరంలోని జాతీయ నాయకుల విగ్రహాల పరిసరాలను శుభ్రపరిచి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి పాఠశాలల వ్యవస్థాపక అధ్యక్షుడు యన్. కేశవరెడ్డి మాట్లాడుతూ చదువులతోపాటు సమాజం పట్ల సేవా దృక్పథాన్ని విద్యార్థులలో పెంపొందించడానికి ఇలాంటి ఎన్ సీసీ కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగడానికి తోడ్పడుతాయన్నారు. విద్యతోపాటు ఇలాంటి కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులలో ఉన్న సేవా భావాన్ని వెలికితీస్తూ వారిని ప్రోత్సహించడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటాయన్నారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ అధికారులు, విద్యార్థులు, యాజమాన్య సిబ్బంది పాల్గొన్నారు.

## గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకై కదిలిరావాలి

- కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష
- 24న రైతులు, యువత, విద్యార్థులతో భారీ ర్యాలీ
- 48 గంటలపాటు జల సమర దీక్ష



మనగళం, కర్నూలు సిటీ : దేశంలోనే అత్యంత వెనుకబడిన మన ప్రాంతానికి జీవనాడైన గుండ్రేవుల ప్రాజెక్టు సాధనకై ఈ నెల 24న జరగనున్న 'జల సమర దీక్ష'కు జిల్లా నలుమూలల నుండి ప్రజలు, రైతులు, యువత, విద్యార్థులు కదిలి రావాలని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష పిలుపునిచ్చారు. శనివారం బిర్లా కాంపౌండ్‌లోని కేపీఎస్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు గడిచినా, జిల్లాల నుండి హేమాహేమీలైన నేతలు ప్రాతినిధ్యం వహించినప్పటికీ దారిద్ర్య రేఖ కంటే దిగువననే ప్రజలు జీవనం సాగించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు చూపుతున్న వివక్షకు వ్యతిరేకంగా జిల్లావాణిని బలంగా వినిపించే సమయం వచ్చిందని చెప్పారు. ఈ నెల 24న ఉదయం 9:30 గంటలకు రాజ్ విహార్ ఆర్టీసీ పాత డిపో నుండి ధర్నా చౌక్ వరకు రైతులు, యువత, విద్యార్థులతో భారీ ర్యాలీ ఉంటున్నారు. అనంతరం 48 గంటల జల సమర దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలకు, ప్రజా సంఘాలకు ఆహ్వానాలు పంపినట్లు వెల్లడించారు. మన ప్రాంత అభ్యున్నతికి పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని శ్రీహర్ష కోరారు. కార్యక్రమంలో సినియర్ ప్రొఫెసర్ మన్సూర్ రహేమాన్, కేపీయస్ సభ్యులు నౌషాద్, శ్రీనివాసులు, రామాంజనేయులు, ప్రేమ్, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలి

మనగళం, కర్నూలు సిటీ : నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడి సహకారం అత్యంత కీలకమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శనివారం నగరపాలక కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. రహదారులపై పశువుల సంచారాన్ని నియంత్రించడం, ఖాళీ స్థలాలను చెత్తతో అపరిశుభ్రంగా ఉంచిన యజమానులపై చర్యలు తీసుకోవడం, హొటళ్లలో మిగిలిన ఆహారాన్ని బహిరంగ ప్రదేశాల్లో పారవేయడాన్ని అరికట్టడం, పురమిత్ర యాప్ వినియోగాన్ని ప్రతి కుటుంబానికి విస్తరించే అంశాలపై సమీక్షించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ.. నగర పరిశుభ్రత, రహదారి భద్రత, ఆరోగ్య పరిరక్షణలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పశువులను రహదారులపై వదిలితే గోశాలకు తరలించి, వారంలోపు జరిమానా చెల్లించి తీసుకోకపోతే యాజమాన్య హక్కులు రద్దవుతాయని స్పష్టం చేశారు. ఖాళీ స్థలాలను మూడు రోజుల్లో యజమానులు స్వచ్ఛంగా శుభ్రం చేసుకోకపోతే నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హొటళ్లు, రెస్టారెంట్లు మిగిలిన ఆహారాన్ని బహిరంగ ప్రాంగణాల్లో పారవేయడం వల్ల పరిసరాల పరిశుభ్రత దెబ్బతిని స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని, రహదారులు లేదా డ్రైనేజీ కాలువల్లో ఆహారం పారవేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 119 రకాల నగరపాలక సేవలను సులభంగా అందుకునేందుకు ప్రతి కుటుంబం పురమిత్ర యాప్ తప్పనిసరిగా డౌన్లోడ్ చేసుకుని సమస్యలను వెంటనే తెలియజేయాలని కోరారు. నగర రూపురేఖలను మార్చేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని కమిషనర్ పిలుపునిచ్చారు. సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఇంచార్జ్ ఎస్.ఈ. శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, ఆర్ఓలు జునైద్, స్వర్ణలత, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావంతో విధులు నిర్వర్తించాలి

- పోలీసులు బాధితులకు అండగా నిలవాలి
- ప్రాపర్టీ కేసులు ఛేదించి రికవరీలు బాగా చేయాలి
- రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి
- సైబర్ నేరాలు తగ్గించడమే లక్ష్యంగా ప్రజలను చైతన్యపరచాలి
- నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్






మనగళం, కర్నూలు క్రైం: పోలీసులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలి, బాధితులకు అండగా నిలువాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో శనివారం జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో జిల్లా ఎస్పీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రాపర్టీ కేసులు ఛేధించి రికవరీలు బాగా చేయాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాలు తగ్గించడమే లక్ష్యంగా ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. కర్నూలు, పత్తికొండ, ఆదోని, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధులలో రోడ్డు ప్రమాదాల నివారణ కు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రమాదాలు జరిగే గుంతలు, మలుపులు ఉన్న ప్రాంతాలను గుర్తించాలని, మరమ్మతులు చేయించాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించే ఓవర్ లోడింగ్ వాహనాలను వెంటనే నిలిపి వేయాలన్నారు. డ్రైవింగ్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ ల పై స్పెషల్ డ్రైవ్ చేపట్టి గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. సీసీఎస్ పోలీసులు కర్నూలు నాల్గవ పట్టణ, కర్నూలు మూడవ పట్టణ పోలీసు స్టేషన్ లలో పెండింగ్ లో ఉన్న ప్రాపర్టీ కేసులను ఛేధించాలన్నారు. ఆదివారం పోలీసుస్టేషన్ లలో రౌడీ షీటర్లను కౌన్సిలింగ్ చేయాలన్నారు. రేపు భారత్ బంద్ ప్రకటించిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫేక్ ఎన్ కౌంటర్ పై కర్నూలు కలెక్టరేట్ దగ్గర ర్యాలీలో పాల్గొన్న వారి యొక్క పూర్తి వివరాలను సేకరించాలని అడిషనల్ ఎస్పీ గారికి సూచించారు. నేర నివారణే లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్ బాగా చేయాలన్నారు. గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు. నేర సమీక్ష వేశంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డీఎస్పీలు బాబు ప్రసాద్ , వెంకట్రామయ్య , హేమలత, భార్గవి , సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# ఒకే గ్రూప్‌లో ఐదు జట్లు..



హైదరాబాద్, నవంబర్ 22 ,మనగళం, : వచ్చే ఏడాది జరగబోయే పురుషుల టీ20 ప్రపంచకప్ కోసం భారత్, శ్రీలంకలు భారీ ఏర్పాట్లు చేస్తుండగా%ౌ% అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) కీలక నిర్ణయాలు వరుసగా ప్రకటిస్తోంది. ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభమయ్యే ఈ గ్లోబల్ పోరుకు వేదికల ఎంపికను ఇప్పటికే పూర్తి చేసిన ఐసీసీ, తాజాగా 20 జట్లను నాలుగు గ్రూప్‌లుగా విభజించి విడుదల చేసింది. ప్రతి గ్రూప్‌లో ఐదు జట్లు ఉండగా%ౌ% ఆతిథ్య దేశాలైన భారత్, శ్రీలంకలకు ఈ గ్రూపింగ్‌లో ఏమాత్రం సడలింపు లేకపోవడం విశేషం. ముఖ్యంగా భారత్ గ్రూప్‌లో మళ్లీ పాకిస్థాన్‌ను ఉంచడం అభిమానుల్లో మరింత ఉత్కంఠ రేకెత్తించింది. మరోవైపు లంకకు ఆస్ట్రేలియా వంటి బలమైన జట్టు గ్రూప్‌లో రావడంతో ఆ జట్టుకు తొలిదశ నుంచే కఠిన సవాల్ ఎదురవనుంది. టీ20 ప్రపంచకప్ నిర్వహణపై వేగం పెంచిన ఐసీసీ శనివారం ప్రకటించిన ఈ గ్రూపింగ్ ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. చిన్న ఫార్మాట్ కావడంతో ఒక తప్పిదమే జట్టును వెనక్కి నెట్టగలదన్న నేపథ్యంలో ప్రతి గ్రూప్‌లోని పోటీలు హోరాహోరీగా సాగనున్నాయి. భారత్ ఉన్న గ్రూప్‌లో పాకిస్థాన్ తోడవడంతో ప్రేక్షకులు ఎదురు చూసే ఇండో-పాక్ పోరు మరోసారి ప్రపంచ కప్ వేదికపై రానుంది. భారత్ గ్రూప్‌లో నెదర్లాండ్స్, నమీబియా, యూఎస్ఏ జట్లు ఉండగా, లంక గ్రూప్‌లో ఆస్ట్రేలియా, జింబాబ్వే, ఐర్లాండ్, ఒమన్ జట్లు ఉన్నాయి. ఇంగ్లండ్, వెస్టిండీస్ జట్లు ఒకే గ్రూప్‌లో పడటం, దక్షిణాఫ్రికా%-%న్యూజిలాండ్‌లు గ్రూప్ 4లో ఉండటం ఈసారి పోటీల తీవ్రతను పెంచుతోంది. ప్రతి గ్రూప్ నుంచి టాప్ జట్లు సూపర్ దశకు చేరుకోనున్నాయి. ఐసీసీ ఇప్పటికే వేదికలను ఖరారు చేసింది. భారత్‌లో అహ్మదాబాద్, కోల్‌కతా, ఢిల్లీ, చెన్నై, ముంబై ఐదు నగరాలకు మ్యాచ్‌లు కేటాయించగా%ౌ% శ్రీలంకలో కొలంబో, క్యాండీ వేదికలు సిద్ధమయ్యాయి. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో మార్చి 8న ఫైనల్ జరగనుంది. సెమీఫైనల్స్‌ను అహ్మదాబాద్, కోల్‌కతా వేదికలపై నిర్వహించేందుకు ఆలోచిస్తోందని ఐసీసీ తెలిపింది. ముంబై వాంఖడే కూడా పరిశీలనలో ఉన్నట్టు సమాచారం.పాకిస్థాన్ జట్టు గ్రూప్ మ్యాచ్‌లన్నీ శ్రీలంకలోనే ఆడించాలనే ఒప్పందాన్ని పాక్ బోర్డుతో బీసీసీఐ ఇప్పటికే ఖరారు చేసింది. అయితే పాక్ జట్టు ఫైనల్ చేరితే మాత్రం ఆ మ్యాచ్‌ను అహ్మదాబాద్‌లో కాకుండా ప్రత్యామ్నాయ వేదికలో నిర్వహించనున్నారు.టోర్నీకి అర్హత సాధించిన జట్లను ఏ స్టేడియంలో ఏ మ్యాచ్ ఆడించాలి అనే ఫిక్చర్స్‌ను కూడా త్వరలోనే విడుదల చేయనున్నట్లు ఐసీసీ ప్రకటించింది. రాబోయే ఏడాది భారతదేశంలో ఐదు నగరాలు, లంకలో రెండు నగరాలు ప్రపంచ కప్ ఉత్సాహంతో కదలనున్నాయి. ఇండో%-%పాక్ పోరు, లంక%-%ఆస్ట్రేలియా ఢీ, ఇంగ్లండ్%-%విండీస్ ప్రతిష్టాత్మక మ్యాచ్‌లుఈ వరల్డ్ కప్‌కు అదనపు ఆకర్షణగా నిలవనున్నాయి. పొట్టి ఫార్మాట్‌లో ప్రతి బంతి పరిస్థితిని మార్చగలదన్న వాస్తవం ఈ ప్రపంచకప్‌ను మరింత థ్రిల్లింగ్‌గా మార్చబోతోంది.

# న్యూజిలాండ్ సిరీస్, టీ20 ప్రపంచకప్‌కు ఒకే జట్టు



న్యూఢిల్లీ, నవంబర్ 22, మనగళం,: 2026 టీ20 ప్రపంచకప్ ప్రారంభ సమయం దగ్గరపడుతున్న కొద్దీ, భారత క్రికెట్ జట్టు సన్నాహాలు వేగం అందుకున్నాయి. భారత్%-%శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న ఈ మహా టోర్నీ ఫిబ్రవరి 7 నుంచి మొదలయ్యే అవకాశం ఉంది. అధికారిక షెడ్యూల్ కోసం ఐసీసీ ఇంకా ఎదురుచూపులు పెట్టినా, బీసీసీఐ మాత్రం ముందుగానే తన ప్లానింగ్‌ను సిద్ధం చేసేసింది. ఈ నేపథ్యంలో అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడిస్తున్నాయి. జనవరి 21 నుంచి న్యూజిలాండ్‌తో జరగనున్న ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్, అదే సమయంలో ప్రపంచకప్‌లో ఆడబోయే జట్టును తేల్చేందుకు ముఖ్యమైన పరీక్షగా భావిస్తున్నారు. అందుకే రెండు టోర్నీలకు ఒకే జట్టును ప్రకటించే అవకాశాలు బలంగా ఉన్నాయి. ప్రపంచకప్‌లోకి అడుగుపెట్టే 15 మంది తుది జాబితాకు ఇదే పునాది కానుంది. టీ20 ఫార్మాట్‌లో సూర్యకుమార్ యాదవ్ భారత జట్టును నడిపిస్తుండగా, గత టీ20 ప్రపంచకప్ (2024)ను రోహిత్ శర్మ నేతృత్వంలో గెలిచిన భారత్ ఈసారి టైటిల్ రక్షణ మిషన్‌లోకి అడుగుపెడుతోంది. ఐసీసీ నియమాల ప్రకారం ప్రపంచకప్‌కు నెల రోజుల ముందు జట్టు వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. అందుకే న్యూజిలాండ్ సిరీస్ పూర్తయ్యే సరికి భారత జట్టు రూపురేఖలు ఖరారయ్యే అవకాశం ఉంది. న్యూజిలాండ్‌తో జరగనున్న టీ20 సిరీస్‌కు వేదికలు కూడా నిర్ధారమయ్యాయి. తొలి మ్యాచ్ నాగ్‌పూర్‌లో, తర్వాతి మ్యాచ్‌లు రాయ్‌పూర్, గౌహతి, విశాఖపట్నం, త్రివేండ్రంలో జరిగేలా షెడ్యూల్ ఖరారైంది. ప్రపంచకప్‌కు ముందు భారత్ కేవలం పది టీ20లు మాత్రమే ఆడనున్నందున, ఆటగాళ్ల ఫిట్‌నెస్, వారి ఫార్మ్ ఆధారంగా పెద్దగా మార్పులు లేకుండానే ఇదే జట్టు ప్రపంచకప్ బరిలోకి దిగే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు సూచిస్తున్నాయి. క్రికెట్ అభిమానులకు ఈ సమాచారం ఎనలేని ఉత్సాహాన్ని రేపుతోంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా భారత్ ఈసారి మరింత బలంగా కనిపిస్తుండగా, న్యూజిలాండ్ సిరీస్ ద్వారా జట్టు కాంబినేషన్, ఆటగాళ్ల సమన్వయం ఎలా ఉంటుందోనన్న ఆసక్తి పెరుగుతోంది. 2026 టీ20 ప్రపంచకప్ కోసం దేశవ్యాప్తంగా ఎదురుచూపులు మొదలయ్యాయి.


Printed,edited,published and owned by Nagaruru Raghavendra, Printed At : Global Printers, D.No 10 MIE Industrial Estate, Kallur, Kurnool. AP. Published From H.NO.45/139, Narasimha Reddy Nagar, Kurnool-518004.A.P. Mobile Number : 9160686078. RNI NO. AP TEL/2007/74310.